# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




2

WAVES 2025 సమ్మిట్ ఆన్‌లైన్ చాలెంజ్ లలో యువత ఉత్సాహం గా పాల్గొనాలి


కడప | సంపుటి:01 | సంచిక:102 | బుధవారం | మార్చి 05, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana




# విద్యాధరపురం లో వింతలు చూడతరమా..!!

-కాసుల కోసం ఇంత కక్కుర్తి నా..
-ప్లాన్ ఒకటి నిర్మాణం ఇంకొకటి నా..
-పట్టపగలే వెన్నలాయనే మురళి..
-మళ్లీ అక్రమ అంతస్తు..
-మీ అక్రమాలకు అడ్డుకట్ట వేసేవారే లేక పోయెనే..
-ఎంత లంచాలు ఇస్తే ఇలా లాలుచి పనులు చేస్తారా..

-మురళి లీలకు ముగింపు పలికెవారే లేరా...
-సిటీ ప్లానర్ లో ఇన్ని చిత్రాలున్నాయా..
-కార్పొరేషన్ ను కాపాడే వారే లేరా...
-పేరుకే కూటమి ప్రభుత్వం కుట్రల మాత్రం కోకొల్లలు కమిషనరా...ఓ కమిషనరా...వీరి కమిషన్ వ్యాపారం అపవా...

-మీకు కూడా ఈ కక్కుర్తి లో కొంత వాటాలున్నాయా...?
-ఇక కార్పొరేషన్ ను కాపాడుకోలేమా...?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

నవ్వి పోదురుగాక నాకేల సిగ్గు అన్న చందంగా నాలుగు రూపాయల కోసం నలుగురికి ఆదర్శంగా ,ఉపయోగపడాల్సిన అధికారులు నడివీధిలో న్యాయాన్ని అమ్మకానికి పెడుతున్నారు.ఇలాంటి నీతి లేని అధికార వ్యవస్థ లతో ప్రజలు నలిగి పోతున్నారు. దీర్ఘకాలంగా ఓకే ఆవినీతికి అలవాటు పడిన అధికారులు ఏ అండ దండ లేకున్నా యధేచ్చగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అక్రమ వసూళ్ల కు పాల్పడి జేబులు నింపుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ ఉద్యోగ నిర్వహణ చేస్తూ చలామణి అవుతున్నారు.

మిగతా 2లో



## ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీకి సీఎం చంద్రబాబు

-5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనం
-ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ
-అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు తిరుగు పయనం
-6న ఉదయం దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
-ఆ రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి చంద్రబాబు

2


## 'తల్లికి వందనం' పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్

-'తల్లికి వందనం' పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామన్న మంత్రి లోకేశ్
-పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం
-ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు వెల్లడి



## ఎన్డీయే కలిసి కట్టుగా ఉంటే ఏ పార్టీ అధికారంలోకి రాదు : చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
2024 ఎన్నికలు ఒక చరిత్ర.. 9 నెలల తర్వాత ఎమ్మెల్సీ విజయం మరో చరిత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ లో కూడా రెండు టీచర్ సంఘాలకు ఓట్ వేయమని చెప్పాము . పని చేసే వారికే గెలుపు వరిస్తుంది. జనసేన తరపున పవన్ కళ్యాణ్ కు అభినందనలు. బీజేపీ, జనసేన కార్యకర్తలు క్రమశిక్షణ తో పని చేసారు. ఎన్డీయే ప్రభుత్వం కేంద్రం నుంచి పూర్తిగా సహకరిస్తోంది అని పేర్కొన్నారు సీఎం.అమరావతి స్మశానం అన్నారు. రాజధాని పేరుతో ముడుముక్కలాట ఆడారు. కానీ విశాఖ రైల్వే జోన్ కు ప్రధాని ఫౌండేషన్ వేసారు. ప్రధాని గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేశారు. 67 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కలిసి కట్టుగా ఉంటే ఏ పార్టీ అధికారంలోకి రాదు. ఎమ్మెల్యేలు మాత్రం జాగ్రత్తగా ఉండాలి అని సీఎం స్పష్టం చేసారు.





## 50లక్షలులంచంతీసుకున్నానని ఆధారాలు ఉంటే బయట పెట్టాలి

- చెవిరెడ్డికి సవాల్ విసిరిన పులివర్తి సుధా రెడ్డి..!

లోపలి పేజీలో



## రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి..

సీఎంఆర్ డెలివరి సమయం పొడిగించండి...

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి

2

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు... తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

-అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు
-మార్చి 22లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం
-తదుపరి విచారణ మార్చి 25కి వాయిదా



2

## వీసీల రాజీనామాలపై విచారణకు తోకముడిచిన ప్రభుత్వం

-సవాల్ చేసిన నారా లోకేష్ ఎందుకు వెనుకంజ వేస్తున్నారు?
-అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో మాట్లాడిన బొత్స సత్యనారాయణ
- వీసీల బలవంతపు రాజీనామాలపై మండలిలో ఆధారాలు ఇచ్చాం
- జ్యుడీషియల్ విచారణకు ప్రభుత్వం భయపడుతోంది
- పోలవరం ఎత్తుపై ప్రభుత్వం వివరణ ఇవ్వలేకపోయింది
- చేనేత కార్మికులను గాలికి వదిలేసిన కూటమి సర్కార్
-బొత్స సత్యనారాయణ ఆగ్రహం

ప్రజాభూమి

## ఎల్లమ్మ తల్లి జామ జాతరకు పలాసలో ముమ్మర ఏర్పాట్లు

ప్రజాభూమి పలాస:
పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వేంచేసి ఉన్న ఎల్లమ్మ తల్లి జామి జాతరకు నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేశారు ఈనెల 8 నుంచి మూడు రోజులపాటు జరగనున్న ఎల్లమ్మ తల్లి జామి జాతరకు సర్వం సిద్ధం చేసినట్లు మంగళవారం నిర్వాహకులు తెలిపారు ఈ మేరకు ఉత్సవ విగ్రహాలతో పాటు ఆలయానికి రంగులు వేసి అలంకరణ చేసినట్లు చెప్పారు భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# విద్యాధరపురం లో వింతలు చూడతరమా...!!

మొదటిపేజీ తరువాయి
ప్రభుత్వాలు మారుతున్న ప్రజలు జీవన స్తితి గతులు ఏమాత్రం మారడం లేదు. ప్రభుత్వ పెద్దలు చెప్పే ప్రసంగాలు ,ప్రకటనలు కేవలం ప్రచారానికే పరిమితం అవుతున్నాయే తప్ప ఆచరణలో కనబడకపోవడంతో ఆవినీతి అధికారులు అడ్డు అదుపు లేకుండా అడ్డగోలుగా సంపదను దోచుకుని తింటుంటే ఒకనాడు సిరివెన్నెల సీతారామ శాస్త్రీ పాట

"ఔను నిజం, ఔను నిజం
ఔను నిజం, నీవన్నది,నీవన్నది,
నీవన్నది,నీవన్నది నిజం, నిజం!
లేదు సుఖం, లేదు సుఖం,
లేదు సుఖం జగత్తులో!
బ్రదుకు వృథా, చదువు వృథా,
కవిత వృథా! వృథా, వృథా!
మనమంతా బానిసలం,
గానుగలం, పీనుగలం!
వెనుక దగా, ముందు దగా,
కుడి యెడమల దగా, దగా!
మనదీ ఒక బతుకేనా?
కుక్కల వలె, నక్కల వలె!
మనదీ ఒక బతుకేనా?
సందులలో పందులవలె!
నిజం సుమీ, నిజం సుమీ,
నీవన్నది నిజం సుమీ!
బ్రతుకు ఛాయ,
చదువు మాయ,కవిత కరక్కాయ సుమీ!
లేదు సుఖం, లేదు రసం,చేదు విషం జీవఫలం!
జీవఫలం చేదువిషం,చేదు విషం, చేదు విషం!
ఔను నిజం, ఔను సుమా,ఔను నిజం నీవన్నది!
నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!"

అని గుర్తుకు రాక తప్పడం లేదు. ఇదంతా బెజవాడ కార్పొరేషన్ లో జరుగుతున్న తీరు.ఈ కార్పొరేషన్ రాష్ట్రంలో రెండవది.ఇలాంటి కార్పొరేషన్ లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాల్సిన అధికార వ్యవస్థ మరింత దిగజార్చే విదంగా ప్రవర్తిస్తుండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బెజవాడ కార్పొరేషన్ పరిధిలో సర్కిల్ 1లో ఏ బిల్డింగ్ నిర్మాణం చుసినా అవినీతి లేకుండా నిర్మాణం జరుగుతుంది. గతంలో ఇక్కడ టిపిఓ గా ఉన్న గంధం ప్రసాద్ అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావు. కనీసం జీతం కూడా లేకుండా అవినీతి ఆరోపణలు ఉన్నా సిటీ ప్లానర్ అండదండలు పుష్కలంగా ఉండటం తో అతని అక్రమాలు అన్ని ఇన్ని కావు. అతనికి తోడు కొన్ని తప్పుడు పత్రికలు కొంతమంది తప్పుడు జర్నలిస్టులను లంచాలు వాటా ఇచ్చి తప్పుడు పనులు చేసి పదవి విరమణ చేసిన ఫించన్ కూడా లేకుండా ఆవినీతి సొమ్ముతో బ్రతుకు సాగిస్తున్నారు. అలాంటి అవినీతి అధికారి అవినీతి మరకలు చేరిగి పోక ముందే బీల్డింగ్ ఇన్స్పెక్టర్ గా మురళి గౌడ్ సర్కిల్ 1 లో విధుల్లో చేరిన ఈయన ఆయన్ని మరిపించే స్థాయికి ఇప్పుడిప్పుడే చేరువ అవుతున్నారు.

దీనికి కారణం సిటిప్లానర్ చేతి వాటమే.గత ప్రభుత్వ హయాంలో ఓ పెద్ద మనిషి సిఫార్సు తో వచ్చి ఇక్కడే తిష్ట వేసి తమ అవినీతి కి అడ్డాగా కొంతమంది ని ఏర్పాటు చేసుకుని నగరంలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తూతూ మంత్రంగా ఇస్తూ అప్పనంగా దోచుకుంటూ పై అధికారుల ను కూడా బురిడీ కొట్టిస్తూ తమ బుట్ట నింపుకుంటూ ఉన్నారు.ఈ నేపధ్యంలో భవానిపురం డివిజన్ విద్యాదరి పురం లో ఓ నిర్మాణం చూస్తే వీరి అవినీతి మొత్తం బైటికి వస్తుంది. అనుమతి ఇచ్చింది ఇంటికి నిర్మాణం మాత్రం వ్యాపారం నిమిత్తం. దీనిని బట్టి వీరి అవినీతి తో ఎన్నో కొంపలు కూలూస్తూ ,మరేన్నో కొంపలు అవినీతితో నిర్మిస్తు వీరు మాత్రం నీతి మంతుల వలె వ్యవహరిస్తుంటే కార్పొరేషన్ ప్రజలు ఖంగుతింటున్నారు.

ఇలాంటి వ్యవహారాలపై కఠినంగా ఉండాల్సిన పురపాలక కమిషనర్ కామ్ గా ఉండటంతో ఆయనపై కూడా పుకార్లు షికార్లు కొడుతున్నాయి.ఇప్పటికే లోకయిక్తా లో బెజవాడ కార్పొరేషన్ కంపు కుప్పలు తెప్పలుగా ఉండి త్వరలోనే వెలువడనున్న తీర్పు పెను సంచలనంగా మారబోతునేది తెలిసి కూడా ఇంకా తప్పుడు పనులకు ఆజ్యం పోస్తున్న వైనం చూస్తే చివరికి ఐ ఏఎస్ లు కూడా అవినీతి మరక అంటించు కొక తప్పదన్న సంకేతాలు వినిపిస్తున్నాయి.

# వీసీల రాజీనామాలపై విచారణకు తోకముడిచిన ప్రభుత్వం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై విచారణకు సవాల్ చేసిన ప్రభుత్వం తీరా మండలిలో ఆధారాలు చూపగానే తోకముడిచిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడుతూ వీసీలతో బలవతంగా రాజీనామాలు చేయించారనే ఆరోపణలపై విచారణకు సిద్ధమంటూ సవాల్ చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపగానే ఎందుకు వెనక్కివెళ్ళారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత ఎక్కడా, ఎప్పుడూ ఇలా వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించిన ఘటనలు లేవని అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... గవర్నర్ నియమించిన విసి లని ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్, కార్యదర్శులు ఏ విధంగా రాజీనామాలు చేయమని ఆదేశిస్తారు? ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేయడంపై జ్యుడీషియల్ విచారణ జరపాలని కోరాం. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపాలంటూ సవాల్ విసిరారు.

తీరా సభలో అన్ని వివరాలను ముందుంచడంతో, దానిపై సమాధానం చెప్పలేక దబాయింపులు, బుకాయింపులకు దిగారు. పరుష పదజాలంతో దూషణలకు తెగబడ్డారు. వీసీలు తప్పు చేస్తే విచారించండి, వారిపై చర్యలు తీసుకోండి, ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ప్రభుత్వం మారగానే వైస్ ఛాన్సలర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించడం దారుణం.

ఇది మొత్తం విద్యా వ్యవస్థకే కళంకం. - పోలవరం ఎత్తు తగ్గింపుపై వివరణ ఇవ్వాలిపోలవరం ప్రాజెక్ట్ అనేది ఈ రాష్ట్రానికి జీవనాడి. ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పగానే స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి గారు గుర్తుకు వస్తారు. ఈ ప్రాజెక్ట్ ను 45.72 మీటర్లతో నిర్మించిప్పుడే విద్యుత్ ఉత్పత్తి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు నీరు, ఉత్తరాంధ్రకు తాగునీరు అందుతాయి. కానీ ప్రభుత్వం పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ ను కేంద్రమే నిర్మించి ఇవ్వాలి. కానీ చంద్రబాబు మాత్రం తన స్వలాభం కోసం కాంట్రాక్టర్ల కోసం తామే నిర్మిస్తామని బాధ్యత తీసుకున్నారు. చివరికి పోలవరం ఎత్తుపైన కూడా చంద్రబాబు రాజీ పడుతున్నారు. రికార్డులను పరిశీలిస్తే ఇందులో వాస్తవాలు బయటపడతాయి. దీనిపై వివరణ ఇవ్వాలని మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశాం. కానీ ప్రభుత్వం నుంచి దీనిపై సూటిగా సమాధానం రాలేదు. పోలవరం ఎత్తును తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం సిద్దమైందని అర్థమవుతోంది. వైయస్‌ఆర్‌సీపీగా దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం.- చేనేత కార్మికులను మోసం చేస్తున్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేనేత కార్మికులను గాలికి వదిలేసింది. దీనిపై మండలిలో ప్రశ్నిస్తే శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారంటూ మాపై ప్రభుత్వం ఎదురుదాడి చేస్తోంది. బీసీల గురించి మాట్లాడితే ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేస్తారా? చేనేత కార్మికుల కోసం రూ.వెయ్యి కోట్ల నిధిని పెడతానని మోసం చేసిన ఘనత చంద్రబాబుది. 2019-24 మధ్య వైయస్ఆర్ నేతన్న నేస్తం కింద రూ.960 కోట్లు నేతన్నలకు ఇచ్చాం. రూ.1396 కోట్లు వారి పెన్షన్ ల కోసం ఖర్చు చేశాం. కానీ కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అంటూ అంకెల గారడీతో ప్రచారం చేసుకుంటోంది. తమకు అనుకూలమైన మాధ్యమాల్లో లేనిది ఉన్నట్లుగా చాటుకుంటోంది. బలహీనవర్గాల విషయంలో న్యాయం చేయకపోగా వారిని కించపరిచేలా మాట్లాడుతున్నారు. మీడియా ప్రశ్నలకు బదులిస్తూ...- సంక్షోభంలో ఉన్న విద్యుత్ డిస్కామ్ లు వాటిని కాపాడటానికి వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం రూ. 47వేల కోట్లు ఖర్చు పెట్టింది. ట్రూఅప్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసిన రూ.15 వేల కోట్ల ప్రభారాన్ని ప్రభుత్వమే భరించాలి. - 2014-19 లో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అప్పుల్లో కనీసం మూడోవంతు కూడా మా హయాంలో చేయలేదు. - రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడా మా పార్టీ అభ్యర్థులు పోటీ చేయలేదు. కూటమి నిలబెట్టిన అభ్యర్థులకు మేం వ్యతిరేకమని మాత్రమే చెప్పాం. ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. రిగ్గింగ్‌లు, డబ్బు పంపిణీ, అధికార దుర్వినియోగంతో కూటమి అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచారు. ఉత్తరాంధ్రలో రఘువర్మ తమ అభ్యర్థి అంటూ కూటమి నేతలు ప్రచారం చేసుకున్నారు. ఇప్పుడు ఆయనక బదులు గెలిచిన శ్రీనివాసులు నాయుడిని తమ అభ్యర్థి అంటూ చెప్పుకోవడం దారుణం. ఎవరికో పుట్టిన పిల్లవాడిని తమ కొడుకు అని చెప్పుకుంటున్నట్లుగా ఉంది

# WAVES 2025 సమ్మిట్ ఆన్‌లైన్ చాలెంజ్‌లలో యువత ఉత్సాహం గా పాల్గొనాలి

### "జాతీయ భద్రతా దినోత్సవం" ను నిర్వహించిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, విశాఖపట్నం

### సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ రాజీందర్ చౌదరి ఐ. ఐ. ఎస్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:-
జాతీయ భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని, విశాఖపట్నంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విభాగం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, విశాఖపట్నం లు సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాయి. భద్రతా చర్యలపై అవగాహన పెంపొందించడం, ప్రజల్లో భద్రతా సంస్కృతిని బలపరచడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా CBC అదనపు డైరెక్టర్ జనరల్ రాజీందర్ చౌదరి, భద్రతా చర్యల ప్రాముఖ్యతను వివరించారు. "భద్రత అనేది కేవలం నిబంధన కాదు – అది మనందరి బాధ్యత. జాతీయ భద్రతా దినోత్సవం మనకు భద్రతా చర్యలను పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. నిరంతర విద్య, కట్టుబాటు ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను రక్షించుకోవచ్చు," అని ఆయన అన్నారు. అలాగే, రాబోయే WAVES 2025 సమ్మిట్ లో భాగంగా జరుగుతున్న ఆన్‌లైన్ చాలెంజ్‌లలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.NISF జనరల్ మేనేజర్, పరాక్రమ అవార్డు గ్రహీత డా. జి. పి. ఆర్. కృష్ణ భద్రతా చర్యల ప్రాముఖ్యత, అవగాహన సృష్టించడం, రోజువారీ జీవితంలో భద్రతా నిబంధనలను అమలు చేయడం ఎంత కీలకమో వివరించారు.కార్యక్రమంలో "ఒక మొక్క – తల్లి పేరుతో" (Ek Ped Maa Ke Naam) అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించగా, 200 మందికి పైగా పాలిటెక్నిక్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతేకాక, NISF నిపుణులు అగ్ని ప్రమాదాల నివారణ, అగ్నిమాపక పరికరాల వినియోగం, CPR పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి, విద్యార్థులకు అత్యవసర జీవితరక్షణ నైపుణ్యాలను అందించారు. CBC గీత-నాటక విభాగం కళాకారులు భద్రతా అవగాహన పెంచే తెలుగు పాటలను ప్రదర్శించారు.పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ "ఒక మొక్క – తల్లి పేరుతో" కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమం చివర్లో పోటీల విజేతలను సన్మానించడంతో పాటు, విశిష్ట అతిథులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో CBC విశాఖపట్నం ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీరామ మూర్తి కండాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. నారాయణ రావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విజయవంతమైన కార్యక్రమం భద్రతా అవగాహన ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సురక్షిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడాన్ని ప్రోత్సహించింది.

# రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి..

## సీఎంఆర్ డెలివరి సమయం పొడిగించండి...

ఢిల్లీ: భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం కలిశారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. బకాయిలు పెట్టి పదేళ్లయినందున వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. 2021, జూన్ నుంచి 2022, ఏప్రిల్ వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని వారు కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువును నెల నెల రోజులు కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని కేంద్ర మంత్రి జోషికి తెలియజేశారు. * 4 వేల మెగావాట్ల మంజూరును పునరుద్ధరి ంచండి...తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో నాలుగు వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుదుత్పత్తిని తాము ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. పౌరసరఫరాల శాఖ బకాయిల విడుదల, 4 వేల మెగావాట్ల మంజూరు పునరుద్ధరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు

# ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీకి సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సీఎం చంద్రబాబునాయుడు ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనమవుతారు. ఆ రోజు ఢిల్లీలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు చేరుకుంటారు. 6వ తారీఖున ఉదయం తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి వెళతారు. అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, రాత్రికి అక్కడే బస చేస్తారు. 7వ తేదీన అమరావతికి చేరుకుని, వెలగపూడి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశంలో పాల్గొంటారు. చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది.

# 'తల్లికి వందనం' పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని త్వరలోనే అమలుచేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ ను త్వరలోనే ప్రకటిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇక మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో వైసీపీ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ బదులిచ్చారు. 'తల్లికి వందనం' సహా అన్ని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్న లోకేశ్.. నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంపై గత వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని విమర్శించారు. చంద్రబాబు నేతృత్వంలో గత టీడీపీ హయాంలో 1.82 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి తీరుతామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

### ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్: మంత్రి నారా లోకేశ్

ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ పై శాసన మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నకు ఈరోజు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువకులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. వారందరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ నిర్వహించలేదు.

ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదు. దీనిపై వైసీపీ సమాధానం చెప్పాలి. ఉపాధ్యాయ నియామకాల్లో 1994 నుంచి చూస్తే.. 2,60,194 పోస్టులు భర్తీ చేశారు. అందులో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1,80,272 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఒక్క టీడీపీ హయాంలోనే 70 శాతం టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు డీఎస్సీ ఫైల్ పైనే మొదటి సంతకం చేశాను. అందులో భాగంగానే 02-07-24 తేదీన టెట్ నిర్వహించడం జరిగింది. 4.27 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.68 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. 1.87 లక్షల మంది అర్హత సాధించారు.
03-10-24 నుంచి 21-10-24 వరకు టెట్ పరీక్షను పూర్తిచేయడం జరిగింది. వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ నివేదిక త్వరలోనే రాబోతోందని భావిస్తున్నాం. ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ సభ సాక్షిగా హామీ ఇస్తున్నా. ప్రతిపక్ష పార్టీ నేతలు నా శాఖకు సంబంధించి ప్రశ్నలు వేసి.. చర్చించేందుకు సిద్ధంగా లేరని, ఇది చాలా బాధాకరం. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు... తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. మార్చి 22లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25కి వాయిదా వేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం ఈ పిటిషన్ ను విచారించింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య విధానాలకు సరైన సమయం అవసరమని వ్యాఖ్యానించారు. మీరు నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పాలని అన్నారు. రీజనబుల్ టైమ్ అంటే ప్రస్తుత అసెంబ్లీ కాల పరిమితి ముగిసేంతవరకా? అని ప్రశ్నించారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో కీలక పరిణామం... అందుబాటులోకి కన్వేయర్ బెల్ట్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
గత నెల 22న నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో 8 మంది గల్లంతయ్యారు. వారి కోసం గత 11 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్ లో కొన్ని అడుగుల మేర బురద పేరుకుని ఉండడంతో సహాయక బృందాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. టన్నెల్ వద్ద కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వచ్చింది. సాంకేతిక సిబ్బంది కన్వేయర్ బెల్టును పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్టు సాయంతో టన్నెల్ లోని బురదను బయటికి తరలిస్తున్నారు. దాంతో, సహాయక చర్యల్లో కొద్ది మేర పురోగతి కనిపించింది. దీనిపై అధికారులు స్పందిస్తూ... ఘటన స్థలం నుంచి 6 వేల క్యూబిక్ మీటర్ల బురదను తొలగించాల్సి ఉందని తెలిపారు. టన్నెల్ లో 200 అడుగుల వరకు బురద, మట్టి, రాళ్లు పేరుకుపోయాయని వివరించారు.

ప్రజాభూమి

## రాష్ట్రస్థాయి కబడ్డీ విజేత బొడ్డపాడు జెస్సి టీం

ప్రజాభూమి పలాస:



పలాస మండలం బొడ్డపాడు లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో బొడ్డపాడు గ్రామానికి చెందిన జెస్సి కబడ్డీ జట్టు విజేతగా మొదటి బహుమతి మంగళవారం అందుకుంది అలాగే ద్వితీయ బహుమతి బహడపల్లి టీముకు దక్కించుకుంది తృతీయ బహుమతి వైజాగ్ వారియర్స్ నాలుగో బహుమతి విజయనగరానికి దక్కింది పలాస ఎమ్మెల్యే భౌతి శిరీష భర్త వెంకన్న చౌదరి న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు పలాస వజ్రపుతోరు మండలం టిడిపి నాయకులు అందరూ కలిసి రాష్ట్ర స్థాయి కాబట్టి పోటీలు పోరా హోరిగా జరిపారు దీంతోపాటు బెస్ట్ ప్లేయర్ అవార్డులు ఇచ్చినట్లు యువజన సం ఘం అధ్యక్షుడు తామడ క్రాంతి తెలిపారు.

# జాతీయ రహదారి పనుల పరిశీలన

## పోరుమామిళ్ల మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మైదుకూరు టూ సింగరాయకొండ 167 బి జాతీయ రహదారి పనులను పరిశీలించిన బిజెపి నాయకులు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండల కేంద్రమైన మైదుకూరు టు సింగరాయకొండ 167 బి జాతీయ రహదారి పనులను మంగళవారం బిజెపి నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి మాట్లాడుతూ. పోరుమామిళ్ల మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారి పనులు శరవేయంగా జరుగుతున్నాయి ఈ రహదారి అమలులోకి వస్తే ప్రయాణ భారం, ప్రయాణ దూరం చాలా తగ్గుతుందన్నారు. ఆనాడు వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉండగా స్వర్ణ చతుర్ముఖి అనే పేరుతో నాలుగు వరుసల రహదారులు మొదలుపెట్టారు దానికి కొనసాగింపుగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాలుగు వరసలు, ఆరు వరుసల రహదారులు దేశం నలుమూలల విస్తరిస్తున్నారు దీనివల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడి దేశం అభివృద్ధి చెందుతున్నారు. భారతదేశంలో అన్ని ప్రాంతాల అభివృద్ధిని కోరుకునేది భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అని తెలియజేశారు.పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర మాట్లాడుతూ, ఈ రహదారి పూర్తయితే ఈ ప్రాంతంలోని గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయి పండించిన పంటలు దేశంలో ఎక్కడికైనా రవాణా చేయవచ్చు భూములు ధరలు పెరుగుతాయి ఇలాంటి ప్రయోజనాలు చేకూరుస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీకి. నరేంద్ర మోడీకి మనమంతా వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ పందరి, మండల నాయకులు వంకదారి జయరాం, పి. బ్రహ్మయ్య, డి. శ్రీనివాసులరెడ్డి, డి మోహన్ రెడ్డి, కందుకూరి చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం-తోసినంత సాయాన్ని అందిద్దాం

## వన్యప్రాణులకు నీటిని ఆహారాన్ని అందిద్దాం

ప్రజాభూమి, పులివెందుల



ఎండలు ఎక్కువ తీవ్రత అవుతున్న తరుణంలో వన్యప్రాణులకు నీటిని ఆహారాన్ని అందిద్దామని నడుము కట్టి ముందుకు వచ్చారు.మన పులివెం దులకు చెందిన టైలర్ శివారెడ్డి మరి కొంతమంది యువకులు ఉత్సాహంగా ముందుకువచ్చారు . దీంతో మంగళవారం నుండి దాతల సహాయ సహకారాలతో ఉన్నప్రాణులకు నీటి తొట్లను కొనుగోలు చేసి వాటిని అడవిలో పెట్టి ఆ తొట్లో నీటిని ఏర్పాటు చేశారు. అరటి పండ్లు, కర్బుజా కాయలు, టమోటాలు, ఇతర ఆహార పదార్థాలు తీసుకువెళ్లి అడవిలో ఉన్న కోతులకు అందజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి, గంగిరెడ్డి లు మాట్లా డుతూ వన్యప్రాణులకు నీటిని ఆహారాన్ని అంది ద్దామని ఒక గ్రూపును తయారుచేసి ఆ గ్రూపులో కొంతమంది సభ్యులను చేర్చడం జరిగిందన్నారు. వన్య ప్రాణులకు ఆహారాన్ని నీటిని అందించేందుకు ఎవరైనా దాతలు సహాయం చేసేందుకు ముందుకు రావచ్చు అని తెలుపగా ప్రతి ఒక్కరూ గ్రూపు సభ్యులు వారికి తోచినంత సహాయాన్ని ఫోన్ పే ద్వారా అందించడం జరిగిందన్నారు. గ్రూపు సభ్యులే కాకుండా ఎవరైనా సరే వన్యప్రాణుల ఆకలి దప్పికలు తీర్చేందుకు తోసిన సహాయాన్ని అందించవచ్చు అన్నారు. దాతలు సహాయాన్ని అందించేవారు ఈ ఫోన్ పే నెంబర్ కు 8008339 188 డబ్బులు వేసినా కూడా వారి పేర్లను గ్రూపులో యాడ్ చేసి వారి వివరాలు కూడా తెలపడం జరుగుతుందన్నారు. దాతలు ఎవరైనా సహాయం చేయాలనుకున్నవారు పైన కనపర్చిన నెంబర్ కు తోచినంత ఫోన్ పేద్వారా డబ్బులు పంపించవచ్చు న్నారు. మీరు పంపించిన డబ్బులు ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా మూగజీవాల కోసమే ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, మదన్, బద్రి లో పాల్గొన్నారు

## పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధి తమ లక్ష్యం



### మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల పట్టణంలోని మెయిన్ బజార్లో రోడ్డు డివైడర్లు ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా పరిశుభ్రపరచినట్లు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు. ఇరువైపులా ఉన్న షాపుల యజమానులు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను డివైడర్లలో వేయరాదని సూచించారు.. అవి వేయడం ద్వారా కలుషితమై అనారోగ్యాలకు దారితీస్తుందని ఆయన పేర్కొన్నారు.. చెట్లను నాటినప్పుడు చెట్ల పెరుగుదల తగ్గిపోతున్నారు. పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధి తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.. పట్టణంలో ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఘనంగా జాతీయ లైన్ మెన్ దినోత్సవ వేడుకలు

### విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

ప్రజాభూమి, పులివెందుల



విద్యుత్ లైన్ మెన్, ఉద్యోగుల సేవలు వెలకట్టలే నివి అని కడప జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ రమణ పేర్కొన్నారు మంగళవారం స్థానిక డివిజన్ కార్యా లయంలో జాతీయ లైన్ మెన్ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడప జిల్లా విద్యుత్ శాఖ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి జాతీయ లైన్మెన్ దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణం అని ముఖ్యంగా విద్యుత్తు సంస్థలు పనిచేసే ప్రతి ఒక్క లైను ఇన్స్పె క్టర్, లైన్మెన్ ల సేవలు వెలకట్టలేనివి అన్నారు ముఖ్యంగా విద్యుత్ లైన్ల పై పనులు నిర్వహిస్తున్న సమయంలో ఎల్సీలు తీసుకున్నప్పుడు జాగ్రత్తగా ఒకటి, రెండుసార్లు పూర్తి సమాచారం అందుకున్న తర్వాతనే ఎల్సి రిటర్న్ చేయాలని ,విద్యుత్తులో పనిచేసే ప్రతి ఒక్క కార్మికుడు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా ఉద్యోగం చేయాలని ఏవైనా సమస్య లు ఉంటే మా దృష్టి తీసుకొని వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన విద్యుత్ ఉద్యోగుల లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, లైన్మెన్ వీరాంజనేయులు (అంజి) లకు 2025 ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, ఏడిఈ గురు మోహన్ రెడ్డి, ఏడిఈ సుధాకర్ రెడ్డి, ఏడి నాగేంద్ర, ఏఈ జగదీష్ రెడ్డి,సబ్ ఇంజనీర్, లైనింగ్ ఇన్స్పెక్టర్ లైన్మెన్ , తదితరులు పాల్గొన్నారు.



## అబాకస్ ఒలంపియాడ్ లో ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ

- కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

రాయలసీమ జోనల్ స్థాయిలో ఆర్కే ఎడ్యుటెక్ సొల్యూషన్స్ వారు నిర్వ హించిన అబాకస్ ఒలంపియాడ్ లో ఉషాకిరణ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి తెలియజేశారు. కడప లోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో ఏ కేటగిరీలో ఉషా కిరణ్ పాఠశాలకు చెందిన ఒకటవ తరగతి విద్యార్థి ఎల్. హేమంత్, రెండవ తరగతి విద్యార్థి ఎం. శివ కార్తీక్ జోనల్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధిం చినట్లు తెలిపారు. రెండవ తరగతి విద్యార్థిని జి వెంకట భవ్యశ్రీ , నాలుగవ తరగతి విద్యార్థిని కే. వైష్ణవి తృతీయ స్థానాన్ని సాధించి నిర్వాహకుల నుండి జ్ఞాపికను, సర్టిఫికెట్ లను పొందినట్లు కరస్పాండెంట్ తెలియజేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థు లను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయును లు జి. శివజ్యోతి, ఎన్. మల్లీశ్వరి, పి. కళ్యాణి లను కరస్పాండెంట్ అభినందించారు.

# ఉద్యోగులకిచ్చిన హామీలు ఏమయ్యాయి?

## ఎస్టీయు రాష్ట్రనాయకులు పి.రమణారెడ్డి, యు. సుబ్రమణ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా తాత్సారం చేయడం తగదని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు.పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి,సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు కావస్తున్నా ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను ఒక్కటంటే ఒక్కటి పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు.డిఎలు,బకాయిల చెల్లింపు,మధ్యంతరభృతి, పీఆర్సీ,సిపియస్ రద్దు తదితర అంశాలపై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అటకెక్కించడం సమంజసం కాదన్నారు.జీతాల నుండి మినహాయించుకుని పొదుపు చేసుకున్న జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు,తుదిచెల్లింపులు సంవత్సరాల తరబడి చెల్లించకపోతే ఎలా అని ప్రశ్నించారు.పిల్లల పెళ్లిల్ల కొసం,వైద్యఖర్చుల కోసం దాచుకున్న సొమ్మును చెల్లించకపోవడం దారుణమన్నారు. పన్నెండవ పీఆర్సీ గడువు దాటి పది నెలలు కావస్తున్నా కమీషన్ కూడా నియమించకపోవడం,మధ్యంతర భృతి ప్రకటించకపోవడం సరికాదన్నారు.ఇక సరెండర్ లీవ్ బిల్లులు,పదకొండవ పీఆర్సీ బకాయిలు,పెండింగ్ డిఎ బకాయిల చెల్లింపులు చేయకుండా చోద్యం చూడడం తగదన్నారు. వెంటనే పీఆర్సీ కమీషన్ ను నియమాంచి ముప్పై శాతం ఐఆర్ ను ప్రకటించాలని,పెండింగ్ లోన్లు,తుదిచెల్లింపులు,డిఎ పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఈనెలాఖరు నుండి ఉద్యమకార్యాచరణ చేపట్టక తప్పదన్నారు.పాఠశాలల పునర్వ్యవస్థీకరణలోని లోపాలను సరిచేసి,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేదిశగా చర్యలు చేపట్టాలని సంఘాలు, ఉపాధ్యాయులు నెత్తీనోరు కొట్టుకుంటుంటే ఉన్నతాధికారులు ఏమాత్రం లెక్కచేయకుండా వారి ధోరణిలోనే చర్యలు చేపట్టడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, జిల్లాకార్యవర్గసభ్యులు శేఖర్ బా బు, పుల్లారెడ్డి, గురయ్య,వెంకటరామయ్య,రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వాకా చంద్రశేఖర్, బి.సుబ్బారెడ్డి,కె.శ్రీనివాసులు,మూల రామక్రిష్ణారెడ్డి, నారాయణరెడ్డి, మండలశాఖల బాధ్యులు పుల్లయ్య,వెంకటరెడ్డి,వి.వి.నారాయణ, జయరామిరెడ్డి మరియు శివారెడ్డి, వెంకటసుబ్బయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

# విద్యార్థినిలు, మహిళలుసైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం "సాధికారిత గల మహిళ-సామాజిక బాధ్యతలో ప్రధాన పాత్ర" అనె అంశంపై విద్యార్థినీలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాని అధ్యక్షులుగా ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజ్ అధ్యక్షుత వహించగా, ముఖ్య అతిథిగా పోరుమామిళ్ళ సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి పాల్గొని మహిళలు,విద్యార్థినీలు సోషియల్ మీడియా వినియోగం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషియల్ మీడియా అనేది రెండు వైపుల పదును గల కత్తి వంటిదని మంచితో పాటుగా, జాగ్రత్త వహించకపోతే ప్రాణాలకు కూడ ముప్పు వస్తుందని, సోషియల్ మీడియా వలన బాధితులైన వివిధ సంఘటనలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి.డేవిడ్ రాజ్ మాట్లాడుతూ మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ అధ్యక్షులు శ్రీమతి డాక్టర్ సులోచన మాట్లాడుతూ మహిళా విధ్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, సాధ్యమైన వరకు సమస్యలు రాకుండా చూసుకోవాలని ఒకవేల అనుకొకుండా వస్తే వాటిని ఏదుర్కో వడానికి సంసిద్దులై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి విధ్యార్థినీలు యన్ నవిత, యస్ ఛాంద్, యల్ అపర్ణ, శీరీష, పి.చిన్ని, వై స్వప్న, కె నవీన జ్యోతి మరియు కళాశాల మహిళా సిబ్బంది సబిత,దివ్య మాట్లాడారు. కార్యక్రమ అనంతరం ఎస్సై కొండారెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు



# పులి జాడలు కనిపించలేదు

## -ట్రాప్ కెమెరాలో చిక్కిన నెమళ్లు, కుందేలు, కుక్కల ఫోటోలు

## -ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణ

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల గత నెల రోజులుగా చిరుత సంచారం చేస్తున్నట్లు లింగాల సింహాద్రిపురం పులివెందుల మండలాల ప్రజలు ఆరోపిస్తున్న విషయం అందరికీ తెలిసినదే, అయితే గ్రామాలలో పులులు తిరుగు తున్నాయన్న భయంతో రైతులు, గ్రామ ప్రజలు, పశువుల కాపరులు,ఎక్కడికి వెళ్లకుండా కొన్ని రోజులపాటు ఇండ్లకే పరిమితం కావడం తెలిసిన విషయమే,ఈ విషయాన్ని కలెక్టర్, ఎస్పీ కి దృష్టికి తీసుకెళ్లడంతో ఫారెస్ట్ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి ఉంచారు. పంట పొలాలలో కొన్ని ట్రాప్ కెమెరాలు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పంట పొలాలలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను తీసి పరిశీలిస్తే వాటిలో నెమలి, కుందేళ్లు, కుక్కల ఫోటోలు కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ సందర్భంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ పులులు సంచరించిన విషయం వాస్తమైతే అవి అక్కడే ఉండే దానికి ఆస్కారం లేదన్నారు. అంతేకాకుండా ఎండలు ఎక్కువగా ఉండటంతో అవి చెట్ల పొదల్లో తలదా చుకుంటాయన్నారు. ఎండల వేడిమి కి పులులు తట్టుకునే అవకాశం లేదన్నారు. అయి నా కూడా రైతులు ప్రజ లు కొంచెం అప్రమత్తం గా ఉండాలని, తోటల దగ్గరికి వెళ్లేటప్పుడు కర్ర చేతిలో పట్టుకొని వెళ్లడం మంచిదన్నారు. తోటలో పెట్టిన కెమెరాల ను తొలగించడం జరిగిందన్నారు.





## ఘనంగా టిడిపి మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు



### - పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్

ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల కన్వీనర్ రామమునిరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి దక్కారమేష్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆధ్వర్యంలో రామమునిరెడ్డి సతిమణి సునీతారెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే తెలుగు తమ్ముళ్లు ఈ వేడుకను సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దక్కారమేష్, మహమ్మద్ లు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు రామమునిరెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఒకవైపు కార్యకర్తల సంక్షేమం, మరోవైపు వేంపల్లె మండలాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కొనియాడారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, రెడ్డి కిషోర్, బాలకృష్ణారెడ్డి, మాబుషరీఫ్, ఆదినారాయణ, మడక శ్రీను, గండికోటశివ, రాము, శ్రీను, రాజానాయక్, భాస్కర్, గిరి, కొండయ్య, పీరా సాహెబ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన ఎస్సారైటి డిప్లొమా విద్యార్థులకు ఆఫర్ లెటర్స్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు మార్చి 1 వ తేదీన చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ వీల్స్ ఇండియా లిమిటెడ్ వారు అప్రెంటిస్ ఆర్ ట్రైనీ ఉద్యోగాల కొరకు పాలిటెక్నిక్ ఈఈఈ ఫైనలియర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో హర్ష వర్ధన్, గంగా మహేష్, శివ భరత్, మాధవ్, ముని స్వామి, హేమంత్ కుమార్, సుష్మిత, సుధీర్, చరణ్ కుమార్ రెడ్డి, లక్ష్మి కళ్యాణ్,భార్గవి, వర ప్రసాద్, కిరణ్ కుమార్, అర్షియా, రెడ్డి భాష, సారా,చిన్న నరసింహ, శ్రీనాథ్ మొత్తం 18 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి కంపెనీ తరపున ఆఫర్ లెటర్స్ మంగళవారం అందజేయడం జరిగిందని, వీరికి నెలకు 18 వేల వేతనము ఇవ్వబడుతుందని టీ.పి.ఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన వారిని చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వేంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభిందనందించారు



ప్రజాభూమి

## మరో కేసు... గుంటూరు జైలు నుంచి పోసానిని ఆదోనికి తరలిస్తున్న పోలీసులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటాడుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్ పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలిస్తున్నారు. తొలుత పోసాని రాజంపేట సబ్ జైల్లో ఉన్నారు. ఆ తర్వాత నరసరావుపేట కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. అయితే తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని... తనను నరసరావుపేట జైల్లో కాకుండా గుంటూరు జైలుకు తరలించాలని పోసాని కోరడంతో జడ్జి అంగీకరించారు. జడ్జి ఆదేశాల మేరకు ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇప్పుడు ఆదోని పోలీసులు ఆయనను ఆదోనికి తరలిస్తున్నారు.

# విద్యార్థుల ధారణాశక్తిని పెంపొదించి ప్రగతిపథంలో నడవాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

విద్యార్థుల ధారణాశక్తిని పెంపొదించి ప్రగతిపథంలో నడవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మనస్తత్వవేత్త సింగంశెట్టి అభిషేక్ తెలిపారు. మంగళవారం మండలంలోని నరసింహాపురం లో వున్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో కే.సి. పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయానికి ఎనిమిది సూత్రాలు అనే అంశయం పై అవగాహనా సదస్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సిద్దేశ్వర రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ధారణాశక్తిని పెంపొదించి ప్రగతిపథంలో నడిపించే లక్ష్యంతో పయనించాలని, మెదడుకున్న శక్తిని గుర్తుంచుకోవడం, ఆలోచనాతీరును మార్చుకోవడం, ధారణాశక్తిని అభివృద్ధిచేసుకోవడం ఎలాగో వివరించారు.

చదువును ఆరాధించడం మంచి విద్యార్థిగా, మంచి శిస్యుడిగా, పలువురికి ఆదర్శంగా నిలవడానికి అవసరమైన మార్గాలు సూచించారు. ఆత్మవిశ్వాసం ఉండేలే గానీ దేన్నైనా సాధించగలమన్న నమ్మకం వస్తుందని, వ్యక్తిగత విషయాల్లో అయినా, వృత్తిలో అయినా ఆత్మవిశ్వాసంతో తీసుకునే నిర్ణయాలు, చేసే పనుల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తమను తాము మార్చుకుని ప్రపంచన్ని కొత్త దృష్టికోణంతో చూస్తూ విజయం సాధించడమెలాగో తెలిపారు. మనం విచారంగా ఉంటె జీవితం పరిహాసం చేస్తుందని, మనం సంతోషంగా ఉంటె జీవితం చిరునవ్వు చిందుస్తుందని, మన సంతోషం ఇతరులకు పంచితే జీవితం సలామ్ చేస్తుందని తెలిపారు. అంతేకాకుండ మిమ్మల్ని మీరు ఎవరితోనూ పోల్చుకో వద్దని ఆలా చేస్తే మిమ్మల్ని మీరు అవమానించుకున్నట్లు అని, దీని వాళ్ళ ఆత్మ విశ్వాసం సన్నగిల్లుతుందని, పరిష్కారం లేని సమస్యలు ఉండవని ప్రతి సమస్యకి పరిష్కారం



ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి హుస్సేన్ రెడ్డి, ఎమ్.వి.వి. ప్రసాద్, ఏ.ఓ. ఎమ్. రజనీకాంత్ రెడ్డి, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డిఎస్పీ భావన సూచించారు. మంగళవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మెడికల్ క్యాంప్ కడప జిల్లా పోలీస్ శాఖ వారు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు వికసిత ఫౌండేషన్ సంయుక్తంగా కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ ప్రొద్దుటూరు డిఎస్పి భావన ముఖ్య అతిథిగా వించేసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్, డాక్టర్ పద్మజ,డాక్టర్ జ్యోతి, డాక్టర్ నజ్మా బీజన్, డాక్టర్ సుజాత మహిళ మణులకు వారి వారి వ్యాధి సంబంధిత చికిత్స నిమిత్తం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ డిఎస్పి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి విద్య వైద్య ఆరోగ్య రక్షణ వాణిజ్య వంటి అనేక విభాగాల్లో కూడా ముందంజలో ఉండి అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపును అందరూ సద్వినియోగపరుచుకోవాలని మహిళలు వారి యొక్క సమస్యలపై పోరాడి తమ కాళ్ళపై తాము నిలబడేలా మనోధైర్యంతో ముందుకు రావాలని తెలియజేశారు. ఈ మెగా క్యాంపుకు విచ్చేసిన డాక్టర్లకు మరియు డిఎస్పికి వికసితా ఫౌండేషన్ ఫౌండర్ శూలం లక్ష్మీదేవి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ మహిళలు స్వతహాగా శక్తివంతులు వారి యొక్క మనోధైర్యం ఓపికతో ఎన్నో విజయాలు సాధించగలరని వారికి ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క పద్ధతిలో గౌరవ డిఎస్పీకి స్వాగతం పలికారు. ఈ మెడికల్ క్యాంప్ నందు ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న 118 మంది మహిళలు ఈ మెడికల్ క్యాంపు నందు పాల్గొని డాక్టర్లను సంప్రదించారు. ఈ కార్యక్రమంలో డాన్సర్ మహి, లక్ష్మి, దేవిక, జ్యోతి,





సుబ్బయ్య, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల మహిళ ఉపాధ్యాయులు, ఎన్సీసీ ట్రైనర్ దావీదు .పాల్గొన్నారు

# పోషకాహారం, పండ్లు తప్పనిసరిగా ఆహారంలో చేర్చాలి



ప్రజాభూమి, ప్రొద్దుటూరు:


పోషకాహారం, పండ్లు తప్పనిసరిగా ఆహారంలో చేర్చాలిలని ప్రముఖ నేత్ర వైద్యురాలు డాక్టర్ మౌనిక తెలిపారు. మంగళవారం ఎస్పీసిఎన్ రామేశ్వరం స్కూల్ లో 56 మందికి జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఉచితంగా అద్దాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తో పాటు ఏ సీజన్ లో అందుబాటులో ఉండే పండ్లు ఆ సీజన్ లో తప్పక తీసుకోవాలని కోరారు.

అలాగే ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం తో పాటు ప్రతి రోజు ఇచ్చే గుడ్డుతో పాటు రాగి గంజి, చక్కీ లు తీసుకోవడం వలన ఆరోగ్యపుష్టి కలుగుతుందని వివరించారు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభిస్తాయని తెలిపారు తదుపరి ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఈ స్కూల్ లో సుమారు 10 శాతం మందికి దృష్టి లోపం ఉందని కావున ప్రతి ఒక్కరు కూడా డాక్టర్ మౌనిక చెప్పినట్లు పిల్లలు పాటిస్తే, అలాగే మేనరికం వివాహాలు చేసుకోకుండా అరికట్టాలని కోరారు.

పాఠశాల హెడ్ మాస్టర్ సత్య బాబు మాట్లాడుతూ ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రఘు రామిరెడ్డి 2024 అక్టోబర్ లో తమ స్కూల్ నందు అందరు పిల్లలను చాలా సమయం తీసుకొని 3 రోజులు చాలా చక్కగా ప్రైవేట్ ఆసుపత్రికిలకు దీటుగా పరీక్షలు చేసి ఈ రోజు కళ్లఅద్దాలు ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. తదుపరి డాక్టర్ మౌనిక, సత్య బాబు చేతుల మీదుగా అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఓ శ్రీదేవి, ఏఎన్ఎంలు విజయ కుమారి, రాధ, ఆశా లక్ష్మి పాల్గొన్నారు

# 9న ఆర్యవైశ్య సభ ప్రత్యేక సర్వసభ్య సమావేశం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఈనెల 9 వ తేది ఆదివారం ఉదయం 11 గంటలకు ఆర్యవైశ్యసభ ప్రత్యేక సర్వసభ్య సమావేశం స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ అధ్యక్ష, కార్యదర్శులు బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సమావేశంలో అధ్యక్షుల వారి తొలిపలుకులు, ఆర్యవైశ్యసభకు చెల్లించే దసరా రుసుములు పెంపు విషయము గురించి చర్చించి అమోదించడం, శ్రీవాసవి తల్లం వీరయ్యశ్రేష్టి వృద్ధాశ్రమం ఎన్నికల గురించి లీగల్ అడ్వయిజర్ ఇచ్చిన నివేదిక గురించి మరియు కార్యవర్గ సభ్యులు సి.వి.సురేష్ ఇచ్చిన నివేదిక గురించి చర్చించి ఆమోదించడం, అమ్మవారి శాలలోని శ్రీనగరేశ్వరస్వామి సన్నిధిలో స్ఫటికలింగం ఏర్పాటు చేయడం, పూజా విధానములు జరిపే విషయం గురించి చర్చించి ఆమోదించడం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి ప్రతిరోజు ఉదయం 9-30 నిమిషాల నుండి 10-30 నిమిషాలలోపు నూతన బంగారు పుష్పాలతో అర్చన, ఉభయదారులను ఏర్పాటు చేసుకొనుట విషయముల గురించి చర్చించి ఆమోదించడం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి పూర్వం చేయించిన బంగారు, వెండి పుష్పములు భక్తులకు అమ్మకము చేయుట గురించి చర్చించి ఆమోదించడం,

ఆర్యవైశ్యసభ 130 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో జరిగిన ఆర్యవైశ్యసభ ఎన్నిక నియమావళి తేదీలను మార్పు చేసే విషయము గురించి చర్చించి ఆమోదించడం, ఇతర విషయాలపై చర్చ జరుగుతుందని వివరించారు. సభ్యులు విధిగా పాల్గొనాలని సూచించారు.



## మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాభూమి ముద్దనూరు

మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ముకుంద రెడ్డి, సిడిపిఓ ముంతాజ్ బేగం పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మంగళవారం మహిళా దినోత్సవాల్లో భాగంగా అంగనవాడి సిబ్బందికి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మహిళలకు మహిళ చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే వారి హక్కులు సాధించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే బాల్యవివాహాల నిరోధకానికి అడ్డుకట్ట వేస్తూ తన కుటుంబాన్ని ఆర్థిక అభివృద్ధి బాటలో నడిపించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది తయారుచేసిన తినుబండారాలు వంటకాలు ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం, ముద్దనూరు ఐ సి డిసి కార్యాలయం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్



ప్రజాభూమి ,బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారిమఠంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల విద్యాలయం నందు 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు ఇంటర్ ఫస్టియర్ చేరుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.ఉమా మహే శ్వర్ పాత్రికేయుల సమావే శంలో తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్రహ్మంగారిమఠంలోని అంబేద్కర్ గురుకులం నందు ఐదో తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందుటకు ఆసక్తిగా ఉన్న విద్యార్థులు దరఖాస్తును ఆన్లైన్ ద్వారా మార్చి ఆరవ తేదీ లోపు నమోదు చేసుకోవాలని వారు సూచించారు ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం ఐదో తరగతికి మధ్యాహ్నం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వారు వివరించారు. పూర్తి వివరాలకు 8309399642 నెంబర్ ను సంప్రదించగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది బసిరెడ్డి, పద్మనాభ మూర్తి,బొల్లు రామ్మోహన్,గురురత్నం, ప్రవీణ్,అశోక్ కుమార్, మహేంద్ర, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హై స్కూల్లో పోలీస్ అధికారుల మార్గదర్శకత్వంలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభ

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ మంగళవారం పోలీస్ అధికారుల మార్గదర్శకత్వంలో వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, అవగాహన మరియు సామాజిక బాధ్యత భావన పెంపొందించాలనే ఉద్దేశంతో పోలీస్ అధికారులు సూచనలు అందించారు. పోటీల సమయంలో విద్యార్థులు సమాజంలో క్రమశిక్షణ, న్యాయం, చట్టపాలన వంటి అంశాలపై తమ ఆలోచనలను వ్యక్తపరిచారు. పోటీల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన పోలీస్ అధికారులకు శ్రీ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పోటీలు మరింత మందికి ప్రేరణగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ భావనలను, సామాజిక అంశాలపై అవగాహనను కళారూపాల ద్వారా వ్యక్తీకరించే అవకాశం పొందారు. పోటీల్లో విజేతలకు పాఠశాల యాజమాన్యం పురస్కారాలు అందజేశారు







## రాణి తిరుమల దేవి కళాశాలలో విద్యార్థులు - వారి జీవితం పై అవగాహన సదస్సు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి కళాశాలలో మంగళవారం కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సఫాలా బి అన్ స్టాపబుల్ కార్యక్రమంలో భాగంగా మోటివేటర్ అభిషేక్ సింగంశెట్టి జీవితంలో ఎటువంటి విషయాలను మెరుగుపరుచుకోవాలో విద్యార్థిని విద్యార్థులకు చాలా స్పష్టంగా తెలియజేశారు.

విద్యార్థులు ఎటువంటి వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలి మరియు చుట్టుపక్కల వారితో ఎలా స్నేహభావాలను కలిగి ఉండాలో తెలియజేశారు. మొబైల్ ఫోను ఎలా ఉపయోగించుకోవాలి, గూగుల్ అడ్వాంటేజెస్ అండ్ డిసడ్వాంటేజెస్ గురించి, ఆరోగ్య సంరక్షణ గురించి ఒక బలమైన కాన్ఫిడెన్స్ అందించారు. జీవితంలో ఓపిక నేర్పు సహనం మీద పూర్తి అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మరియు గురువుల యొక్క ప్రాముఖ్యతను చాలా వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, తమ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఇకమీదట తల్లిదండ్రులతోనే మెమెంటోస్ ను ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరుణేంద్ర శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు అధ్యాపకేతుల బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు డైరెక్టర్ సుబ్బరాయుడు, రాజు పాల్గొన్నారు

# ప్రజల ప్రాణాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

**గోదావరిలో రాకపోకలపై నియంత్రణ ఎక్కడ?**

**బ్రిడ్జి లంకకు తరచూ పడవలపై ఎందుకు వెళుతున్నారు**

**అసలు రాత్రివేళ బ్రిడ్జి లంకకు వెళ్లడంలో ఆంతర్యం ఏమిటి**

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేశారా ?**

**పడవ బోల్తా ఘటనలో ఇద్దరు మృతి బాధాకరం**

**బాధ్యులపై చర్యలు చేపట్టాలి**



**తక్షణం కంట్రోలు రూమ్ ఏర్పాటుచేయాలి**

**మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి**

**-కోటిలింగాల ఘాట్ ఇసుక ర్యాంపుల వాళ్ళేం చేస్తున్నట్టు**

**-పుష్కర్ ఘాట్ పరిశీలించిన మాజీ ఎంపీ భరత్ రామ్ వ్యాఖ్యలు**

**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**


ప్రజల ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి నిర్లక్ష్యంగా ఉందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. స్థానిక పుష్కరాల రేవు సమీపంలో గోదావరిలో పడవ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తంచేసారు. మంగళవారం ఉదయం పుష్కర్ ఘాట్ ని ఆయన పరిశీలించారు. అనంతరం మాజీ ఎంపీ భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ కోటిలింగాల ఘాట్ నుంచి తరచూ బ్రిడ్జి లంకకు జనాలు బోట్ల మీద బ్రిడ్జి లంకకు వెళ్తున్నట్లు తెలుస్తోందన్నారు. అసలు ఇలా ఎందుకు వెళుతున్నారో పర్యవేక్షణ ఏమైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. పైగా రాత్రి వేళ బ్రిడ్జి లంకకు వెళ్లాల్సిన అవసరం ఏముందన్నారు. పేకాట కోసమా, పార్టీలు చేసుకోడానికా, మరి దేనికోసం వెళ్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు.గతంలో ఇదే పుష్కరాల రేవులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 29 మంది ప్రాణాలు కోల్పోయారని మార్గాని భరత్ రామ్ గుర్తుచేసారు. మళ్ళీ పుష్కరాలు రాబోతున్నాయని, అటువంటి పరిస్థితిల్లో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోందని ఆయన నిలదీశారు. ఒకపక్క లంకలోని రెస్టారెంట్ దగ్గరకు టూరిజం బోటులో జనం వెళుతున్నారని, అలాంటప్పుడు రిస్క్యూ ఆపరేషన్ ఏమైనా చేస్తున్నారా అని భరత్ రామ్ ప్రశ్నించారు. అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని అన్నారు. నిన్న ప్రమాదం రాత్రి 7గంటలకు జరిగితే, నగర నడిబొడ్డులో ఘటన జరిగితే రిస్క్యూ ఆపరేషన్ టీమ్ రాత్రి 11గంటల ప్రాంతానికి వచ్చారంటే ఎంత అన్యాయం అని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేసారు. ఎందుకంటే 12మంది బోటులో వెళ్తే, పదిమందికి ఈత రావడం వలన వచ్చేసినట్లు చెబుతున్నారని మిగిలిన ఇద్దరు ఈతరాక పోవడం వలన ప్రాణాలు కోల్పోయారని అంటున్నారని భరత్ పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు జరుగుతుంటే అసలు ఏమిచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ఇది ప్రభుత్వ వైఫల్యంగా భరత్ పేర్కొన్నారు. ఏడాదిన్నరలో పుష్కరాలు జరుగబోతున్న సమయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఆయన ప్రశ్నించారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో శంకర మఠం ఎదురుగ ఉండగా కంట్రోలు రూమ్ ఏర్పాటుచేయించి, పాపికొండలు టూర్ కి సంబంధించి పర్యవేక్షణ చేయించామని భరత్ గుర్తుచేశారు. కనీసం దాన్ని 24గంటలూ పనిచేసేలా చూడాలి కదా అని ఆయన ప్రశ్నించారు. పర్యవేక్షణ జరగడం లేదంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అర్థం అవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని కంట్రోలు రూము ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి దురదృష్టకర ఘటనలు జరిగితే, 20లక్షలు, 25లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు తక్షణం స్పందించి మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి , ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని భరత్ రామ్ డిమాండ్ చేసారు. అలాగే బాధ్యులపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.ముఖ్యంగా కోటిలింగాల రేవులో ఎమ్మెల్యే మనుషులు ఇసుక ర్యాంపులు నడుస్తున్నాయని, 12,13సొసైటీలు రోజూ యథేచ్ఛగా బోట్లమీద బోట్లు పనిచేస్తున్నాయని, కొన్ని వందల లారీల్లో ఇసుక తరలిస్తున్నారని భరత్ రామ్ పేర్కొన్నారు. వైసిపి హయాంలో ఇలా లేదన్నారు. కనీసం బోట్లమీద ఇసుక కోసం వెళ్లేవారు కూడా పడవ ప్రమాదంపై స్పందించలేదని ఆయన వాపోయారు. వీళ్ళు స్పందించి ఉంటె, ఆ ఇద్దరి ప్రాణాలు దక్కేవని, డబ్బులు దోచేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలను కాపాడడంలో లేదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు. మహాశివరాత్రి రోజున తాడిపూడిలో ఆరుగురు యువకులు చనిపోవడంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున కార్యాచరణతో చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని భరత్ డిమాండ్ చేసారు.

**గౌతమీ సూపర్ బజార్ వ్యవహారం నిగ్గు తేల్చాలి**

గౌతమీ సూపర్ బజార్ కి చెందిన స్థలం లీజు విషయంలో తనకు ఐదుకోట్ల రూపాయలు లంచం ఇచ్చినట్లు ఆరోపించిన ఈవీఎం ఎమ్మెల్యే ఇప్పుడు అక్కడ నిర్మాణాలు జరుగుతుంటే ఏమిచేస్తున్నట్టు అని భరత్ ప్రశ్నించారు. ఎందుకు ఆపడంలేదని ఆయన నిలదీశారు. మరి ఈవీఎం ఎమ్మెల్యేకు డబ్బులు ముట్టాయేమో అని ఆయన అనుమానం వ్యక్తంచేసారు. అన్యాయంగా అక్రమంగా లీజుకి ఇచ్చారని మీరే చెప్పి, ఇప్పుడు నిర్మాణం జరుగుతుంటే ఆపకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని భరత్ నిలదీశారు. తమకు అంటుకున్న బురదను ఎదుటివారిపైన జల్లేయడం అంటే ఇదేనని ఆయన వాపోయారు. సూపర్ బజార్ స్థలాన్ని పరిరక్షించే చర్యలు చేపట్టి, నిర్మాణం ఆపాలని, లేకుంటే తాము అక్కడ ధర్నా చేస్తామని ఆయన ప్రకటించారు. నిజం నిగ్గు తేలాలని ఆయన అన్నారు.

## కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ను కలిసిన స్పార్క్ ఫౌండేషన్ ఛైర్మన్ సందీప్‌హ్యాక్-ఫ్రీ సైబర్ ప్రో లాక్ కాన్సెప్ట్ అమలు పై చర్చ


**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**



స్పార్క్ ఫౌండేషన్ ఛైర్మన్ సాయి సందీప్ మంగళవారం కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ నుకలసి "హ్యాక్-ఫ్రీ సైబర్ ప్రో లాక్" సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంకుబేటర్ కాన్సెప్ట్ అమలు కోసం చర్చలు నిర్వహించారు. ఈ ప్రాజెక్టు ద్వారా కాకినాడ జిల్లాలో సైబర్ భద్రతను పెంచుకోవడానికి, సైబర్ దోపిడి నుండి ప్రజలను రక్షించడానికి ఉపయోగపడుతుందని, విద్యార్థులు, ప్రజల మధ్య సైబర్ వ్యవస్థపైఅవగాహన పెంచడానికి తగు ప్రణాళికలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో, స్పార్క్ ఫౌండేషన్ తరపున ప్రదీప్ అన్ని యూనివర్సిటీ చాలెంజ్"లో విజేతగా నిలిచినందుకు మరియు నాసా అంబాసిడర్ సర్టిఫికేషన తో కలెక్టర్ షాన్ మోహన్ సన్మానించారు. సీఈఓ సాయి ప్రదీప్ తన ప్రతిభతో ఈ ప్రతిష్టాత్మక చలెంజ్ లో సఫలమయ్యారన్నారు. భవిష్యత్తులో, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ స్పార్క్ ఫౌండేషన్ యొక్క సలహాదారుగా చేరే అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ భాగస్వామ్యంతో, సైబర్ భద్రత, విద్య, మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయడానికి సంకల్పించారు.ఈ ప్రాజెక్టులలో ముఖ్యంగా ఒక గ్రాండ్ ఇన్క్యుబేటర్, సెంటర్ ద్వారా కొత్త మైండ్స్ ను ప్రోత్సహించడానికి, సాంకేతికత మరియు పరిశోధన రంగంలో కొత్త అవకాసాలను సృష్టించడానికి సహాయం చేస్తుందని. వైవిధ్యమైన అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.స్పార్క్ ఫౌండేషన్ ఈ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేయాలని, ఇంకా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని అభినందించారు.

## వరుపుల రాజాకు ఘన నివాళులర్పించిన ఏలేశ్వరం కుటమి నాయకులు కార్యకర్తలు

**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**




మాజీ డి సి సి బి చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గం టీ డి పి ఇంచార్జి వరుపుల రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏలేశ్వరం టీ డి పి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు రాజన్న అభిమానులు వరుపుల రాజా కి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏలేశ్వరం ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ యువ నాయకులు బొదిరెడ్డి గోపి , మూది నారాయణస్వామి ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సూతి బురయ్య , కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, ఏలేశ్వరం టౌన్ మరియు ఏలేశ్వరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజన్న అభిమానులు పాల్గొనడం జరిగినది.

## రవాణా, కొరియర్ కార్యాలయాల్లో పోలీస్ విస్తృత తనిఖీలు

**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**



కాకినాడ జిల్లా వ్యాప్తంగా కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు సోదాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలపై తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్నారు.ఈ సోదాలలో పోలీస్ జగిలాలు, బాంబులను నిర్వీర్యం చేసే విభాగం, స్థానిక పోలీస్ లు పాల్గొనుచున్నారు. కొరియర్ సేవలు, రవాణా సేవలు అందించే ఆఫీస్ లలో దీపావళి బాణాసంచ, ప్రేలుడు పదార్థాలు, పేలుడు సంభవించే గుణం గల రసాయనాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి కోసం సోదాలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వస్తువులపై ఆరా తీస్తున్నారు. వస్తువులను రవాణా చేసే ముందు పార్సెల్ లేదా బాక్స్ ల యందు ఏమి ఉన్నది, రవాణాకు ముందుగా తెలుసుకొనిన తరువాత మాత్రమే రవాణా చేయాలని, సరుకు లేదా వస్తువులు పంపిన మరియు చేరవలసిన వారి పూర్తి వివరాలు తెలుసుకోవలసిన భాద్యత రవాణా ఏజెన్సీదేనని ఎస్పీ తెలిపినారు.బాణసంచా, పేలే గుణంగల రసాయనాలు, పదార్థాలను అండ్ మత్తు, మాదక ద్రవ్యాల వంటి పదార్థాలను రవాణా చేస్తే, రవాణా చేసిన వారు మరియు రవాణా ఏజెన్సీలపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ వద్ద గంజాయి గాళ్ళ హల్చల్..

**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**



కాకినాడ టౌన్ విద్యుత్ నగర్ లో ఉన్న శ్యామ్ ఇనిస్టిట్యూట్ వద్ద భయభ్రాంతులకు గురి చేస్తున్న గంజాయి బ్యాచ్.వివిధ జిల్లాల నుండి పోటీ పరీక్షల కోచింగ్ కి వచ్చే వారిని బెదిరించి డబ్బులు ఫోన్లు లాకుంతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పోటీ పరీక్షలకు కోచింగ్ కి వస్తున్న అభ్యర్థులను బెదిరించి డబ్బులు స్మార్ట్ ఫోన్లు దోచుకుంటున్న గంజాయి బ్యాచ్.ఈ దోపిడీ సమస్యను పలు సార్లు శ్యామ్ ఇనిస్టిట్యూట్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి మార్పు లేదు.శ్యామ్ ఇనిస్టిట్యూట్ పరువు ప్రతిష్టలు పోతాయని బయటకు పోకుండా గంజాయి బ్యాచ్ మీద చర్యలు కూడా తీసుకోవడం లేదని అభ్యర్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనిగిరి నుండి శ్యామ్ ఇనిస్టిట్యూట్ వచ్చిన అభ్యర్థి వద్ద స్టడీ హావర్ ముగించుకొని రూమ్ కి వెళ్తున్న సమయంలో కొట్టి డబ్బులు ఫోన్ లాక్కున్న గంజాయి బ్యాచ్.ఆ అభ్యర్థి శ్యామ్ ఇనిస్టిట్యూట్ కార్యాలయంలో జరిగిన విషయాన్ని తెలిపినా గొప్యంగా ఉంచాలని హుకుం. భద్రత లేని శ్యామ్ ఇనిస్టిట్యూట్, పరిసర ప్రాంతాలు.మూడు రోజుల క్రిందట అర్ధ రాత్రి సూర్య లేడీస్ హాస్టల్ వద్ద గంజాయి గాళ్ళు సందడిచేస్తున్నారు .ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని కసితో సుదూర ప్రాంతాల నుండి వస్తున్న అభ్యర్థులు, కానీ అక్కడ భద్రత చర్యలు లేవు.తరచూ ఎవరో ఒక్కరిని కొట్టి డబ్బులు ఫోన్లు లాకు పోతున్నా పట్టించుకోని పరిస్థితినెలకొంది. అధికారులు దృష్టి పెట్టి దోపిడీ దాడులను అరికట్టాలని కోరుకుంటున్న పోటీ పరీక్షల అభ్యర్థులు.

## నన్నయలో ఘనంగా ప్రారంభమైన నారీ ఫెస్ట్

**డిగ్రీలు కంటే మానవ విలువలు ముఖ్యం**

**వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ**

**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**




మనిషికి ఎన్ని డిగ్రీలు ఉన్న ప్రేమ, అనురాగం, ఆప్యాయత, ఆదరణ, మానవ విలువలు లేకపోతే డిగ్రీలు అన్ని వృధా అని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో మంగళవారం నారీ ఫెస్ట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ నారీ ఫెస్ట్ కు హాజరైన అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఆడవాళ్ళు ఎన్నో వివక్షతను ఎదుర్కొనే వారని, నేటి సమాజంలో కొంత మార్పు వచ్చిందని, భవిష్యత్ లో వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేయాలన్నారు. ఆకాశంలో సగం, అవకాశంలో సగం మాత్రమే కాదు ఆధరించడంలో కూడా సగం కావాలన్నారు. ఆధరణే ఆధారం, ఆడవాళ్ళు ఆధరణను కోరుకుంటారని, అటువంటి ఆధరణ తల్లిదండ్రుల నుండి, జీవిత భాగస్వామి నుండి, పిల్లల నుండి, గురువుల నుండి, స్నేహితులు సన్నిహితుల నుండి లభిస్తుందన్నారు. మానవ విలువలు పెంపొందించుకోవాలన్నారు. విశ్వవిద్యాలయం మామ్మ మనవరాలు ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని, మామ్మ తరం నుండి మనవరాలు తరం వరకు బంధంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మామ్మ మనవరాలు చెయ్యి పట్టుకొని నడుస్తుంటే మామ్మ స్ఫూర్తిని మార్గదర్శకంగా తీసుకున్న మనవరాలు కనిపిస్తుందని అన్నారు. పెద్దవాళ్ళను ఎప్పటికీ గౌరవించాలని అనాధ ఆశ్రమాలు లేని సమాజం వైపు పయనించాలని సూచించారు. ఈ మూడు రోజుల పోటీలలో అందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. తరువాత వివిధ కేటగిరీలకు చెందిన మహిళలను, శిశువులను వేదికపైకి పిలిచి బుడగలు వదిలి పోటీలు ప్రారంభించారు. అనంతరం గ్రూప్ సింగింగ్, గ్రూప్ డాన్స్, ఫ్యాషన్ షో, స్కిట్స్, మామ్మ మనవరాలు ఫ్యాషన్ షో, హెల్దీ బేబీ పోటీలు నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలు, స్థానిక మహిళలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేశారు. అలాగే స్థానిక పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను బీఈడీ క్లాస్ రూమ్స్ లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమామహేశ్వరిదేవి, ప్రెసిడింగ్ ఆఫీసర్ డా.వి.పెర్సిస్, చీఫ్ పెట్రన్ డా.ఎన్.సజనారాజ్, సెక్రటరీ డా.కె.దీప్తి, జాయింట్ సెక్రటరీ డా.డి.లతా, ట్రెజరర్ డా.బి.విజయకుమారి, స్పెషల్ అడ్వైజరీ కమిటీ మెంబర్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.పి.విజయనిర్మల, డా.కె.సుబ్బారావు, డా.కె.నూకరత్నం, డా.పద్మావతి, డా.కె.రమణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.మార్చి 5 తేది న వర్సిటీ, అనుబంధ కళాశాలల సిబ్బందికి పోటీలు మార్చి 5వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలల మహిళా సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సృజనాత్మక చేతిపనులు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ, పూల అలంకరణ వంటి పోటీలు యూనివర్సిటీలో జరుగుతాయి అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు రూ.100 చెల్లించి స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. నారీ ఫెస్ట్ వేడుకలు మార్చి 6 తేది వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తామని వీసీ తెలియజేశారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నారీ ఫెస్ట్ కార్యక్రమంలో యూనివర్సిటీ జ్ఞాపకాలను, సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు. ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు మరియు మహిళలచే ప్రదర్శించబడతాయని చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. మహిళలందరూ ఈ కార్యక్రమానికి హాజరై నారీ ఫెస్ట్ ను జయప్రదం చేయాలని సూచించారు.

## ఇది పట్టభద్రుల విజయం

**ఎంపీ సానా సతీష్ బాబు**

**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**



శాసనమండలి ఎన్నికలలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించడం పట్ల రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిన నేపథ్యంలోనే పట్టభద్రులంతా సమిష్టిగా కూటమి అభ్యర్థిని గెలిపించుకున్నారని పేర్కొన్నారు. కూటమిపాలనపై విద్యావంతుల్లో నెలకొన్న సానుకూల దృక్పథానికి ఇది నిదర్శనమని, ఈ విజయం పట్టభద్రులకు అంకితమని అన్నారు. శాసనమండలి తిరిగి ఏర్పడిన తర్వాత ఈ నియోజకవర్గం నుంచి టీడీపీ బలపరిచిన అభ్యర్థి గెలుపొందడం ఇదే తొలిసారి అని వివరించారు. అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు ఎంపీ సానా సతీష్ బాబు అభినందనలు చెబుతూ పట్టభద్రులకు, కూటమి నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## సునీల్ కుమార్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి డిమాండ్ చేసిన అంబేద్కర్స్ ఇండియా మిషన్,నాయకులు,సైనికులు.

**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**




రాజమహేంద్రవరం ఐపీఎస్ అధికారి,దళితుల ధైర్యం పి.వి.సునీల్ కుమార్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలని అంబేద్కర్ మిషన ఇండియా నాయకులు , కార్యకర్తలు డిమాండ్ చేశారు.సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐఎం ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. డీజీపి రేసు నుంచి సునీల్ కుమార్ ను తప్పించేందుకే కుట్రలని వారంతా మండిపడ్డారు.రాజమండ్రి లో ఏఐమ్ జిల్లా అధ్యక్షులు దొడ్డా నాగరాజు ఆద్వర్యంలో శాంతియుత నిరసన జరిగింది.తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించిన ఏఐమ్ ఐ స్టాండ్ విత్ పి.వి.సునీల్ కుమార్ అంటూ నాయకులు భాస్కర్, కొయ్య శేఖర్ ,కోరుకొండ నాగేంద్ర,నరేష్, నాగేంద్ర,పెరవలి పండు, మరియు సైనికులు నినదించారు.దళిత సీనియర్ ఐపిఎస్ అధికారిపై కక్ష సాధింపు చర్యలను విరమించుకోవాలని ఎన్ డిఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.- పి.వి.సునీల్ కుమార్ కి జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్న ఏఐఎం నాయకులు ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం తీరుమార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు.

## "పేరాబత్తుల" గెలుపు చరిత్రాత్మకం...

**కూటమిపై విశ్వాసంతోనే అఖండ మెజార్టీ...**

**నాయకులు,కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిది.**

**కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి**


**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం చరిత్రాత్మకమని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలసపాకల గ్రామంలో కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి, అనంత లక్ష్మి నివాసం వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మొదటి ప్రాధాన్యత ఓట్ల తోనే అత్యధిక మెజారిటీ తో గెలవడం పై హర్షం వ్యక్తం చేస్తూ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ..ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి కూటమి అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,461 మెజార్టీ తో అఖండమైన గెలుపు సాధించడం చరిత్రాత్మకమని అన్నారు. కూటమి పాలనపై విశ్వాసం తోనే ప్రజలందరూ ఏకమై రాజశేఖరం కు ఘన విజయాన్ని అందించారని అన్నారు. ఈ గెలుపులో కీలకంగా క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, పిఓసీ లు వ్యవహరించారని అన్నారు. ప్రతీ 30మంది పట్టభద్రుల కు ఒక నాయకుడికి బాధ్యతలు అప్పగించామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే మెగా డిఎస్సి ద్వారా 16,337 టీచర్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. తల్లికి వందనం కూడా విద్యాసంవత్సరంలో ప్రారంభిస్తారని అన్నారు.అధినేతలు చంద్రబాబు,లోకేష్, మా పిలుపును శిరసావహించి నాడు కూటమి ఎంఎల్ఏ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని నేడు కార్యకర్తలు, నాయకులు సుమారు మూడు నెలల పాటు అహర్నిశలు "పేరాబత్తుల" కోసం శ్రమించి కష్టపడ్డారని, వారు పడ్డ కష్టం వలనే పట్టభద్రుల వివరాలు లభ్యమయ్యాయని, వారి ఇండ్లకు వెళ్లి ఓటు అభ్యర్ధించడానికి వీలు కుదిరిందని కొనియాడారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించాలని తెరవెనుక కుట్రలు చేసి జగన్ చతికిలపడ్డాడని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే కూటమి పై విశ్వాసం తో మూడు ఎమ్మెల్సీలు అఖండమైన మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో రాజ్యసభ ఎంపీ గా సానా సతీష్, ఎమ్మెల్సీ గా పేరబత్తుల రాజశేఖరం గెలుపొందడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.కూటమి అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లో ప్రజలకు ప్రభుత్వము పై వ్యతిరేకత ఉందన్న వైసిపి ప్రచారం అసత్యమని తేలిపోయిందన్నారు.కాకినాడ రూరల్ నియోజక వర్గంలో సుమారు 9వేల ఓట్లు పోలయ్యాయని,నియోజకవర్గంలోని కరప మండలం లో సుమారు 74 శాతం కాకినాడ రూరల్ లో సుమారు 61 శాతం ఓట్లు పోలయ్యని,కొందరికి వారు పనిచేస్తున్న సంస్థలలో సెలవులు మంజూరు కాకపోవడం, ఎండ తీవ్రత ఎక్కువ గా ఉండడం,దూరప్రాంతలలో ఉద్యోగం చేస్తున్న వారికి సమయానికి టికెట్స్ దొరకకపోవడం,పోలింగ్ సమయం సాయంత్రం వరకు ఉంటుందన్న అపోహలో మిగతా వారు ఓటు వినియోగించుకోలేదని తెలిపారు. ఈ సందర్భంగా పేరాబత్తుల గెలుపును స్వాగతిస్తూ తెదేపా నాయకులు,కార్యకర్తల నడుమ కేకు కటింగ్ చేసి పంచిపెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులను పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభను విజయవంతం చేయండి - జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి

**ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలం చేబ్రోలు పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నివాసంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆవిర్భావ సభకు పిఠాపురం నియోజవర్గ పరిశీలకులుగా దాసరి రాజు, పి.ఎన్.రాజులను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమించినట్లు ఇంచార్జ మర్రెడ్డి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా దాసరి రాజు మాట్లాడుతూ గ్రామాల వారిగా సమావేశాలు నిర్వహించి జనసేన పార్టీ అధికారం చేపట్టిన తర్వాత జరుపుకునే మొదటి పండుగను ఘనంగా జరుపుకోవాలని తెలియజేశారు. చోడవరం ఇంచార్జ్ పి.ఎన్.రాజు మాట్లాడుతూ ఆవిర్భావ సభను విజయవంతం చేసేందుకు ఇప్పటికే కమిటీలు నియమించడం జరిగిందని, ఈ కమిటీలతో పాటు ఆహ్వాన కమిటీని కూడా ఏర్పాటు చేశామని, మీరందరూ సమన్వయంతో పనిచేసి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఇతర జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకులకు పవన్ కళ్యాణ్ అభిమానులకు ఘన స్వాగతం పలికి ఆతిథ్యాన్ని అందించాలని ఆయన కోరారు. అనంతరం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరం పోటీ చేసి 1,24,702 (62.59%) ఓట్లు సాధించి, 77,421 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించడంతో చేబ్రోలు జనసేన పార్టీ అధ్యక్షుడు, పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నివాసంలో జనసేన పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మరియు ఆవిర్భావ సభకు పిఠాపురం నియోజవర్గ పరిశీలకులుగా నియమించిన దాసరి రాజు, పి.ఎన్.రాజు తదితరులు భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చి అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేసిన ప్రతీ ఒక్క జనసేన నాయకుడికి, కూటమి నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షకు 514 మంది గైర్హాజరు

ప్రజాభూమి,హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లాలో మంగళవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. విద్యార్థులకు పరీక్షకు సంబంధించి సెట్ నెంబర్-1 ప్రశ్న పత్రాలను ను ఉపయోగించారు. పరీక్షకు మొత్తం జనరల్ విద్యార్థులలో 12, 162 మంది విద్యార్థులకు 11,749 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 413 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. అలాగే ఒకేషనల్ విద్యార్థులలో 1696 మంది విద్యార్థులకు గాను 1595 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 101 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లాలో పలు పరీక్షా కేంద్రాలను ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘునాథరెడ్డి, జిల్లా పరీక్షల స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవ ప్రసాద్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు సురేష్ బాబు, రామరాజు, శ్రీనివాసరెడ్డి, డిస్ట్రిక్ట్ ల్వెల్ ఇన్సార్టి వెంకటేశ్వర ప్రసాద్ లు పరివేక్షించారు. పరీక్షల దృష్ట్యా కేంద్రాల వద్ద ఉన్న ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్, ప్రింటింగ్ కేంద్రాలను అధికారులు మూయించారు.

## అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ పడేది లేదు



-రహదారి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని శ్రీ కంఠపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. 8వ వార్డులో రోడ్డు పనులను పరిశీలించి, నాణ్యత కలిగిన ముడి సరుకు ను ఉపయోగించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని మున్సిపల్ అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను నాణ్యత లేకుండా నిర్వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గిరి, టీడీపీ నాయకులు నవీన్, వెంకటేష్, లింగప్ప, మిత్ర వాటర్ ప్లాంట్ నిర్వాహకులు లక్ష్మీ నారాయణ, మున్సిపల్ డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. ధీరజ్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం రవాణా దారుడి అరెస్ట్

-ద్విచక్ర వాహనం, మద్యం స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు పి. నాగమద్దయ్య, జి.మునిస్వామి, గోవింద్ నాయక్, బి.నరసింహ ఆదేశాల మేరకు హిందూపురం ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించి ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎక్సైజ్ సీఐ ఎన్. లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. సీఐ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పోచనపల్లి నుండి హిందూపురంకు వెళ్లే రహదారిలో పెన్నా నది బ్రిడ్జి వద్ద మంగళవారం రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి చాకలి కుంటకు చెందిన రాకేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా కర్ణాటక నుండి మద్యాన్ని తరలిస్తున్నట్లు అంగీకరించారన్నారు. రాకేష్ తన ద్విచక్ర వాహనంలో 11 బాక్సుల హయవార్డ్స్ విస్కీ మొత్తం 1059 టెట్రాప్యాకెట్స్ (99లీటర్లు) కర్ణాటక రాష్ట్ర మద్యం రవాణా చేస్తున్నాడన్నారు. దీంతో మద్యం, ద్విచక్ర వాహనం స్వాధీన పరచుకుని సదరు వ్యక్తి మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చేయడమైనది. ఈ దాడుల్లో ఎస్ఐ లు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, సతీష్, వెంకటేష్, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్, సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోండి

-తహసిల్దార్ కు విన్నవించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా జరుగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలలో అక్రమాలకు తాగు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఈరేష్ కోరారు. ఈ మేరకు మంగళవారం తహసిల్దార్ వెంకటేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఈరేష్ మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గంలో ఓపెన్ టెన్త్ పరీక్షా కేంద్రాల్లో కొందరు కోఆర్డినేటర్లు, సంబంధిత శాఖ అధికారులు కుమ్మక్కై డబ్బులు తీసుకుని అక్రమాలకు పాల్పడేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆరోపించారు. ఇలాంటి చర్యల వల్ల కష్టపడి చదువుకున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తక్షణమే ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసి, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆయన కోరారు. లేని పక్షంలో సమస్యను జిల్లా కలెక్టరు వారి దృష్టి కి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు భగత్, గణేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. దీనిపై తహసిల్దార్ స్పందిస్తూ ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసీపీకి చెంప పెట్టులాంటివి

ప్రభుత్వంపై విద్యావంతులు సంతృప్తిగా ఉన్నారు




ఎన్నికల ఫలితాలపై వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

9నెలల కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై అన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నారని.. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయలు, విద్యావంతులు సానుకూలంగా ఉన్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అని ఆయన వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూటమి మద్దతిచ్చిన అభ్యర్థులు ఐదు చోట్ల గెలవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల చరిత్రలో దేశంలోనే రికార్డు స్థాయి మెజారిటీలతో ఘనవిజయం సాధించడాన్ని బట్టి తెలుగుదేశం ప్రభుత్వంపై మేధావి వర్గం ఎంత సంతృప్తిగా ఉందనేది అర్థమవుతోందన్నారు. గత కొన్ని రోజులుగా వైసీపీ నాయకులు ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ప్రచారం చేస్తున్నారని.. అయితే తాజాగా వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారికి చెంప పెట్టులాంటివన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పోటీలో లేకపోయినా, పీడీఎఫ్ అభ్యర్థుల కోసం పనిచేయాలని ఆ పార్టీ అధిష్టానం ఆదేశించింది. తూర్పు, పశ్చిమగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు కృష్ణా, గుంటూరులో వైసీపీ శ్రేణులు పీడీఎఫ్ అభ్యర్థుల కోసం పని చేశారని.. కానీ వైసీపీ ప్రచారం చేయడం వలన వారికి మరింత నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పనితీరుపై పట్టభద్రులు సంతృప్తితో ఉండటంతోనే తొలి ప్రాధాన్యత ఓటుతోనే కృష్ణా, గుంటూరు పట్టభద్రుల స్థానంలో ఆలపాటి రాజా గెలుపొందినట్లు చెప్పారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానంలోనూ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం భారీ ఆధిక్యాన్ని సాధించారన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తన చేతుల్లోకి తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గాడిలో పెట్టడానికి 9నెలలుగా శ్రమిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టారన్నారు. కానీ వైసీపీ మాత్రం ప్రభుత్వంపై అసంతృప్తి అంటూ వాస్తవ దూరమైన ప్రచారం చేసిందన్నారు. ఇప్పుడు పట్టభద్రులు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ఈ ప్రభుత్వానికి మద్దతు తెలిపారన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఉత్తరాంధ్ర నియోజకవర్గం ఎన్నికల బరిలో టీడీపీ లేదని.. రఘువర్మ, గాదె శ్రీనివాసులు నాయుడు ఇద్దరికీ మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లు వేయాలని వేలాదిమంది టీడీపీ కేడర్‌కు టెలికాన్ఫరెన్స్ ద్వారా మా అధినేత చంద్రబాబు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఎవరు గెలిచినా మనం మద్దతు ఇచ్చిన వారే అని స్పష్టం చేశారన్నారు. ఈ ఫలితాలతో వైసిపి వెన్నులో వణుకు పుడుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణకు ఐక్యంగా కృషి చేద్దాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మాదకద్రవ్యాల నివారణ కోసం పౌరులందరూ ఐక్యంగా కృషి చేద్దామని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్.డి. జి. యస్ కళాశాలలో హిందూపురం సమీపంలోని పాలసముద్రంలో ఏర్పాటు చేసిన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సస్ అండ్ నార్కోటిక్స్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అంశంపై ఒక్కరోజు సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి, నాసిన్ సంస్థ యొక్క అసిస్టెంట్ డైరెక్టర్స్ శివ కుమార్ అయ్యర్, శ్రీధర్ లు పాల్గొని మాట్లాడారు. నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసలయి వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను సర్వనాశనానికి గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నానాటికి ఈ సమస్య సామాజిక సమస్యగా రూపుదిద్దుకుంటూ దేశ అభివృద్ధికి, సమగ్రతకు, సమైక్యతకు అడ్డంకిగా మారుతున్నాయని, యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. మాదకద్రవ్యాల జోలికి పోతే జీవితాలు ఎలా నాశనం అయితాయో కళ్ళకు కట్టినట్టుగా జరిగిన కొన్ని విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరిచేత మాదకద్రవ్యాల జోలికి వెళ్లమని, జీవితంలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వినియోగించమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.జి.ఎస్.ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. నాగేంద్ర కుమార్, డిగ్రీ ప్రిన్సిపాల్ జె.ఎస్.వి.యస్ ప్రసాద్, హెచ్.ఓ.డి అనిల్ కుమార్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు వెంటనే మంజూరు చేయించాలి

-తహసిల్దార్ విన్నవించిన శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కార్మికులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ వేతనాలను వెంటనే మంజూరు చేయించారని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో తహసిల్దార్ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా బకాయి పడ్డ వేతనాలను అందజేయాలని డిమాండ్ చేస్తూ రెవెన్యూ కార్యాలయం ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము కార్మికులకు మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ, శ్రీరామ రెడ్డి తాగునీటి పథకం కార్మికులకు గత 11 నెలల నుండి జీతాలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. గత 11 నెలల నుండి ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, రెవెన్యూ అధికారులకు జీతాల సమస్య, పీఎఫ్ సమస్యలను దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయితే కార్మిక సమస్యల పైన అధికారులు అబద్దాలు చెబుతూ మోసం చేస్తూ మాయమాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత నెల క్రితం కార్మికులు సమ్మెలోకి పోవడానికి సిద్ధమై పంపుసెట్లు, మోటార్స్ ఆఫ్ చేస్తుండగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు జోక్యం చేసుకొని మార్చి 3వ తేదీ లోపు జీతాలు ఖచ్చితంగా అధికారులతో మాట్లాడి జమ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అలా ప్రభుత్వం ఇవ్వకపోతే నా సొంత నిధులతో జీతాలు ఇస్తానని చెప్పి ప్రస్తుతం కార్మికులు జీతాల సమస్య గురించి మాట్లాడితే దాటివేసి ధోరణితో మాట్లాడడం కార్మికులకు మోసం చేయడమేనని పేర్కొన్నారు. కార్మికులు ఇప్పటికే 11 నెలల నుండి నానా అవస్థలు పడుతూ అప్పులు చేసి, ఆ అప్పులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని వాపోయారు. అప్పుల వేధింపులు ఎక్కువై మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ తో అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, మహిళలు, రైతులను ఆదుకునే బడ్జెట్ అంటూ ప్రచారం చేసుకుంటోందని, అయితే ఆచరణలో మాటలకు భిన్నంగా కార్మికులు, రైతులు, పేదలు సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఓ వైపు పెరిగిన ధరలు మరో వైపు తగ్గిపోతున్న ఆదాయాలు, కార్మికులకు సంవత్సరాలు కొద్ది జీతాలు రాకపోతే ఆయా కుటుంబాలు ఎలా జీవనం సాగించాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికులకు బకాయి ఉన్న 11 నెలల జీతాలు వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలని లేనిపక్షంలో ఇతర సంఘాలను కార్మికులను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ కార్యదర్శి నాగేంద్ర, అధ్యక్షులు సోము, ఉపాధ్యక్షులు మురళి, కోశాధికారి రామాంజి, సంయుక్త కార్యదర్శి మంజునాథ్, కమిటీ సభ్యులు జబీ, మల్లికార్జున, సుధ, సోమయ్య, నారాయణప్ప, సుభాష్, గిరీష్, మహానంద్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలి

-మృతురాలి బంధువుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మృతురాలి బంధువులు డిమాండ్ చేశారు. తన భార్య ప్రీతి (25) మృతికి వైద్యులే కారణమని ఆరోపిస్తూ మృతురాలి భర్త హరి, బంధువులు మంగళవారం జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ ముందు ఆందోళన చేపట్టి, సూపరింటెండెంట్ లింగన్నకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త హరి, అత్త కాంతమ్మ, గాయత్రి లు మాట్లాడుతూ, మృతురాలు పట్టణంలోని సూరప్ప కట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. రెండవ కాన్పు కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తన భార్య ప్రీతిని తీసుకుపోవడం జరిగిందన్నారు. పరీక్షలను నిర్వహించిన వైద్యురాలు రక్తం తక్కువ ఉండడంతో పాటు బిపి అధికంగా ఉందని, బిపి అదుపులోకి వచ్చిన అనంతరం ప్రసవం చేద్దామని చెప్పడం జరిగిందన్నారు. బీపీ అదుపులోకి వచ్చి, రక్తం అందించిన అనంతరం ఈ నెల 1వ తేదీన తన భార్యకు వైద్యురాలు సిజేరియన్ చేసి మగ బిడ్డను బయటకు తీశారని, ఆ సమయంలో గర్భసంచికి కుట్లు సక్రమంగా వేయక పోవడం వల్ల ఆపరేషన్ చేసిన గంటకే అధిక రక్త స్రావం కావడంతో 9 పాయింట్లు ఉన్న రక్తం 3.5 కు పడిపోయిందన్నారు. ఈ విషయం వైద్యురాలికి చెప్పిన ఆమె వచ్చి చూడగా ఫోన్ లో నర్సులకు సూచనలు చేశారని, వైద్యురాలు సూచించిన మేరకు నర్సులు చికిత్స చేసినప్పటికీ రక్తస్రావం తగ్గలేదన్నారు. అనంతరం వైద్యురాలు నీరజ ఆసుపత్రికి వచ్చి పరిస్థితి చూసి బాధితురాలు షాక్ గురై డిఐసీ లోకి వెళ్ళిందని, ప్లేట్ లెట్స్ కౌంట్ పడిపోయినందున అనంతపురం తీసుకెళ్లాలని రెఫర్ చేశారని తెలిపారు. 108 అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ అంబులెన్స్ లో అక్కడికి తీసుకెళ్లామన్నారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి అసలు ఆపరేషన్ ఎందుకు చేశారు, గర్భసంచికి కుట్లు సక్రమంగా వేయక ఈ విధంగా జరిగిందని వైద్యులు చెప్పి, తన భార్యను రక్షించడానికి వారు శతవిధాలా ప్రయత్నం చేశారని, అయినప్పటికీ తన భార్య బతకలేదని, తన భార్య మృతికి హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులే కారణమని ఆరోపించారు. వైద్యురాలు నీరజ ఆపరేషన్ థియేటర్ లో ఇతర వ్యక్తులను అనుమతించిందని, అది ఎవరో తేల్చాలన్నారు. అధిక రక్తస్రావం అవుతున్నప్పటికీ అనంతపురంకు ఎందుకు రెఫర్ చేయాల్సి వచ్చిందో వివరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై మాకు న్యాయం జరగకపోతే ఎంతటి వరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ విషయంపై మెడికల్ సూపరింటెండెంట్ లింగన్న ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి బంధువులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలు దాటుతూ వ్యక్తి మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రైల్వేస్టేషన్ లో రైలు పట్టాలను దాటే క్రమంలో పట్టణంలోని సత్యనారాయణ పేటకు చెందిన ఇంద్రనాథ్ గుప్త (52) అనే వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ లో మంగళవారం సాయంత్రం ప్లాట్ ఫారం మారే క్రమంలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొనడంతో ఇంద్రనాథ్ గుప్త అక్కడికక్కడే మృతి చెందాడు. హిందూపురం రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని దేవరపల్లి కి చెందిన కేజీ అంజినప్ప (60) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా అంజినప్ప కుటుంబ సభ్యులకు దూరంగా పక్కనే ఉన్న మల్బరీ షెడ్ లో నివాసం ఉండేవాడు. ఒంటరితనం భరించలేక ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉచితంగా వైద్యం అందించాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఖచ్చితంగా ఉచితంగా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా క్రమశిక్షణ కమిటీ (డిస్టిక్ డిసిప్లినరీ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఎంపానల్ అయిన ఆసుపత్రులలో డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద డబ్బులు వసూలు చేయరాదని, ఎక్కడైనా అలా చేస్తే అలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రులపై ఉందన్నారు. డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఫీజులు వసూలు చేస్తున్నారు, ఇతర కారణాలతో వచ్చిన గ్రీవెన్స్ కు సంబంధించి జిల్లా క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి విచారణ చేయాలన్నారు. ఆర్టిజిఎస్, ఐవిఆర్ఎస్ నుంచి నేరుగా ప్రజలకు కాల్స్ వస్తున్నాయని, ఫోన్ ద్వారా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉన్నారా, సిబ్బంది ప్రవర్తన, వైద్య మిత్రులు, ఆసుపత్రి సిబ్బంది ఎవరైనా డబ్బులు అడిగారా, మందులు అక్కడే దొరికాయా, పారిశుభ్రత, తదితర అంశాలపై ప్రశ్నలు అడుగుతున్నారని, అందులో లేదు అనేది వస్తే తమకు ఫిర్యాదులు వస్తున్నాయని, సక్రమంగా సేవలు అందించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, రిటైర్డ్ సూపరింటెండెంట్ డా.లక్ష్మణ్ ప్రసాద్, ఆయా ఆస్పత్రుల హెడ్స్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.



ప్రజాభూమి, అనంతపురము

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, సీఎం కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ పెట్టాలన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం కోసం హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డిసిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇన్విటేషన్ కార్డు తయారు చేయాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా 2కే మారథాన్ నిర్వహించాలని, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మహిళలకు హెల్త్ చెకప్ చేయాలని, మెడికల్ క్యాంపులు పెట్టాలని, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను సన్మానించాలన్నారు. మహిళా అధికారులు కూడా హాజరుకావాలని, ఈ కార్యక్రమం కోసం మినిట్ టు మినిట్ తయారు చేయాలన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక డిసిసి సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వాలని, పీఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్స్ మంజూరు చేయాలని, ప్రతి పథకం కింద ఆయా బ్యాంకుల పరిధిలో మహిళలకు రుణాలు ఇవ్వాలని, ప్రతి బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేయాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మంజూరైన రుణాలను మహిళా లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, ఎల్డిఎం నర్సింహారావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఏడిసిసి బ్యాంక్ సీఈవో సురేఖ రాణి, ఓఎన్డిసి నోడల్ అధికారి ఇషాంత్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, బ్యాంకర్లు, ఐసిడిఎస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జీవితంలో క్రీడలు భాగం కావాలి...

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

ప్రజాభూమి,విజయవాడ

దైనందిన జీవితంలో ప్రతి ఒక్క మహిళ క్రీడల పట్ల ఆసక్తి చూపడం సమాజంలో ఆరోగ్య అవగాహన పట్ల వస్తున్న మార్పునకు శుభ పరిణామమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో మంగళవారం జరిగిన క్రీడాంశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు కార్యాలయాలలో ఎంతో ఒత్తిడితో సేవలు అందిస్తున్న మహిళలకు ఇటువంటి కార్యక్రమాలు ఆటవిడుపుగా ఉంటాయన్నారు. ఇటీవల సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మహిళలు వ్యాయామం వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. ఇటువంటి అలవాట్లు మహిళల చర్యలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. జిల్లాలో మహిళా ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని వివరించారు. మహిళా ఉద్యోగుల రక్షణ కోసం ఎన్నో కఠినమైన చట్టాలు ఉన్నాయని, జిల్లాలో ఆయా చట్టాలను సంపూర్ణంగా అమలు చేస్తున్నామన్నారు. అనంతరం మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, అంత్యాక్షరి పోటీలను ఆయన ప్రారంభించారు.

## కుక్కుటేశ్వరుడి హుండీ ఆదాయం రూ.11,74,660/-

ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన పిఠాపురం పాదగయా క్షేత్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం వారి హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సిఎఫ్ఓ సిహెచ్.రామ్మోహనరావు, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, జోగా సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకుని 17 రోజులకుగాను రూ.11,74,660/-లు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. గత సంవత్సర హుండీ అదాయంతో చూస్తే ఈసారి ఆదాయం బాగా పెరిగిందని ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్త బృందం, బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది, అర్చకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా పేరాబత్తుల విజయం తెలుగు తమ్ముళ్లు విజయోత్సవ ర్యాలీ.

ప్రజాభూమి తుని



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ విజయం సాధించడం పట్ల కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో విజయోత్సవ ర్యాలీ జరిగినది. ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకట కృష్ణారావు పిలుపుమేరకు మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొని స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య నాయకత్వంలో తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి పెద్ద ఎత్తున కృషి చేశారని, కోటనందూరు మండలంలో 77% పోలింగ్ అయితే రాజశేఖర్ గెలుపు కూడా 77 వేల ఓట్లతో విజయం సాధించడం చాలా ఆనందమని తెలియజేశారు. ఎమ్మెల్సీ గా గెలిచిన రాజశేఖర్ కి అభినందనలు తెలియజేశారు. ఓట్లు వేసి గెలిపించిన పట్టబద్రులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, అంకంరెడ్డి రమేష్, పెనుముచ్చు నాగేశ్వరరావు, బోడపాటి సత్యనారాయణ వాసం నాగేశ్వరరావు, సామినీడి కృష్ణార్జునుడు, బైలపూడి శ్రీరామ్మూర్తి, ఎర్ర సత్యనారాయణ, అంకారెడ్డి వెంకటేష్, రుత్తల సీతయ్య, పెద్ద ఎత్తున కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట లో జనసేన పార్టీ విస్తృత సాయి సమావేశం

ప్రజాభూమి,జగ్గంపేట



జగ్గంపేట టౌన్ లో స్థానిక కృష్ణవేణి థియేటర్ వద్ద జనసేన పార్టీ విస్తృతసాయి సమావేశం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గ చిత్రాడ గ్రామంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం ప్రత్యేకం గా ఈ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా హాజరరాయ్యి చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారి సూచనల మేరకు ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గ చిత్రాడ గ్రామంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఆవిర్భావ సభకు జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలను భారీ స్థాయిలో పిఠాపురం తీసుకు వెళ్లడానికి ఏర్పాటు చేస్తున్నామని, అలాగే నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో నాలుగు కమిటీలు ఏర్పాటు చేశామని ప్రతి కమిటీ లో 5 మంది సభ్యులు ఉంటారు అని, ఈ ఫైవ్ మెన్ కమిటీ ప్రతి గ్రామం వెళ్లి ఆవిర్భావ సభ కి ప్రజలు భారీ స్థాయి లో హాజరు అవ్వడానికి పనిచేస్తుంది అని తెలియచేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, ఎంపీటీసీ దొడ్డా శ్రీను, ఎంపీటీసీ గోకేడ రాజా, ఎంపీటీసీ చక్రారావు, జిల్లా కోఆర్డినేటర్ సూరంపాలెం బాలు, సీనియర్ నాయకులు మేడిబోయిన శ్రీను, కుంచె కోటి, కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి ఐరాజు,జగ్గంపేట మండలం అధ్యక్షులు మరిసే రామకృష్ణ, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ నరసింహం, ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, గంధం ప్రభాకర్, సింగలూరి రాందీపు పాఠంశెట్టి రమేష్,నల్లల శివ,సత్యంశెట్టి గణేష్,గంటా తేజ, నాయుడు, చల్లా లక్ష్మి, డాక్టర్ నాని, మిరియాల గాంధీ,గోన శివ, సద్గురుమూర్తి, గంటా తేజ, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, సుంకర శ్రీను, గందం శ్రీనివాస్,అడబాల వీరబాబు ఇతరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

**తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్**

ప్రజాభూమి,జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు తన సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మేడిబోయిన శ్రీను,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,ఎంపీటీసీ దొడ్డా శ్రీను,మాదారపు వీరబాబు ,మొగిలి గంగాధర్ ,అడబాల వీరబాబు, జీవీ నాయుడు, గంటా తేజ, సాయి,చల్లా లక్ష్మి,పోసిబాబు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

ప్రజాభూమి అమలాపురం

అమలాపురం శివారు చల్లపల్ల సరిపల్లి కూనవరం గోపవరం గ్రామాల లో బెల్టు షాపుల ద్వారా మంగళవారం మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరిగాయి. ఎన్నికలు కోడ్ ఉన్నప్పటికి మద్యం ఆమ్మకాలపై నిషేధం ఉన్నా బెల్ట్ షాపులద్వారా జోరుగా అమ్మకాలు జరిపారు. కొంతమంది అధికారపార్టీ నాయకుల అండ వుండటంతో బహిరంగంగానే అమ్మకాలు సాగాయి. అధికారులెవ్వరు పట్టించుకున్న దాఖలాలు లేవు . పట్టభద్రులు ఎం ఎల్ సి ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మద్యం షాపులు మూసి వేసినా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విచ్చలవిడిగా లభించింది.

## పేరాబత్తుల గెలుపు ప్రజా విజయం...

**విజయానికి కృషిచేసిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు...**

**గండేపల్లి మండలం టిడిపి యువ నాయకులు మరియు మురారి ఉపసర్పంచ్ జాస్తి వసంత్...**

ప్రజాభూమి,జగ్గంపేట



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీచేసిన పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజారిటీతో గెలుపొందటం ముమ్మాటికి ఇది ప్రజా విజయమేనని గండేపల్లి మండలం టిడిపి యువ నాయకులు మరియు మురారి ఉపసర్పంచ్ జాస్తి వసంత్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం పేరాబత్తుల గెలుపు అని అన్నారు. పట్టభద్రుల నమ్మకాన్ని పేరాబత్తుల నిలబెట్టుకుంటారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన అంకితభావంతో పనిచేస్తారన్నారు. పేరాబత్తుల గెలుపునకు కృషిచేసిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా వసంత్ ధన్యవాదాలు తెలియజేశారు.

## జనసేనలోకి పెందం దొరబాబు...

**-ఈనెల తొమ్మిదోన ముహూర్తం ...**

**-వైసీపీ షాక్ ఇవ్వనున్న మున్సిపల్ - కౌన్సిలర్లు, నాయకులు ....**

ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం వైసిపి మాజీ ఎమ్మెల్యే పిండం దొరబాబు జనసేన పార్టీలోకి చేరెందుకు ముహూర్తం ఖరారైంది ఈనెల తొమ్మిదో తారీఖున జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి రెడీగా ఉన్నా దొరబాబు.పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు సజ్జనంలో పడ్డారు ఏం జరుగుతుంది జనసేన పార్టీ సిద్ధాంతాలు ఏంటి మన పార్టీలో ఎలాంటి వ్యక్తిని జాయిన్ చేసుకోవడం ఏంటి .అని పిఠాపురం నియోజకవర్గంలో జనసేన నాయకులు వీర మహిళలు కార్యకర్తలు పిఠాపురం నియోజకవర్గంలో ఏం జరుగుతుంది అని ఆలోచనలో పడ్డారు గత వైఎస్ఆర్సిపి పార్టీలో ఎమ్మెల్యేగా ఉంటూ పిఠాపురం నియోజకవర్గం సర్వనాశనం చేసిన వ్యక్తిని మన జనసేన పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేసిన వ్యక్తిని జనసేన పార్టీలో చేర్చుకోవడం అనేది తప్పుదంగా ఉందని కొంతమంది నాయకులు మాట్లాడుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గ మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ కొండపూడి శంకరా మరియు జనసేన నాయకులు వీర మహిళలు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి గా పిఠాపురం నియోజవర్గం ఎమ్మెల్యేగా కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అధ్యక్షుడు..వైసిపి మాజీ ఎమ్మెల్యే పెండ్లి దొరబాబుని పార్టీలో చేర్చుకోవడం వల్ల ఉపయోగం ఏమీ లేదని అంటున్నారు.అధికారంలో ఉన్నప్పుడు శాసన సభ్యులు గా నియోజకవర్గం అభివృద్ధి కి ఏమాత్రం పాటుపడని వ్యక్తిగానూ,పాలన పాలికాపులకు అప్పచెప్పి, అయిదు సంవత్సరాలు పూర్తి కాకుండానే అయిదు నెలల ముందుగానే అధికారం కోల్పోయిన చరిత్ర కలిగిన వ్యక్తిని, ఎంతో నమ్మకంతో ప్రజలు అందరూ ఏక తాటిపై నిలిచి, అత్యంత మెజారిటీ తో మనం అందరూ గెలిపించుకొని పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి కోరుకుంటున్న తరుణంలో ఎవరి ప్రయోజనం కోసం వారిని జనసేన పార్టీలో చేర్చుకుంటున్నారు.ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ కి శక్తి చాలకా, లేదా మాజీ శాసన సభ్యులు వారి అనుభవం కోసమా అనేది అర్థం కావడం లేదు.ఏ పార్టీని రాష్ట్రంలో నుండి కనబడకుండా చేద్దాం అని రాష్ట్రం అంతా అనుకుంటున్న తరుణంలో, పిఠాపురంలో అదే పార్టీ వ్యక్తులను పార్టీలో చేర్చుకోవడం విచారకరం.ఇది పిఠాపురం నియోజకవర్గం లో ప్రజలందరినీ అవమానిచ్చినట్లే.జనసేన పార్టీ పెద్దలు ఆలోచన చేయాలి.నియోజకవర్గం లో ప్రజలు కూడా ఆలోచిస్తారు.

## సామ్యూల్ రాజును ఘనంగా సత్కరించిన స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు

ప్రజాభూమి,జగ్గంపేట



ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ అందుకున్న జగ్గంపేట గ్రామానికి చెందిన దాసం శామ్యూల్ రాజు ను స్థానిక శ్రీ కాంప్లెక్స్ ఆవరణలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షల తెలియజేసిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఈ సందర్భంగా దాసం శామ్యూల్ రాజు మాట్లాడుతూ విశాఖపట్నం గాజువాక పవర్ జిమ్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ 150 కేజీల విభాగంలో మొదటి బహుమతి సాధించి గోల్డ్ మెడల్ అందుకున్నానని, బెంచ్ ఫ్రెష్ వెయిట్ లిఫ్టింగ్ లో 60 కేజీల విభాగంలో రెండవ స్థానం సాధించి సిల్వర్ మెడల్ అందుకున్నారని జగ్గంపేట హనుమాన్ పవర్ జిమ్ లో శిక్ష తీసుకున్నానని నాకు మా గురువు కన్నారావు మంచి శిక్షణ మంచి నేర్పరతనం నేర్పించి యొక్క బహుమతులు అందుకునే విధంగా శిక్షణ ఇచ్చారని అన్నారు. నన్ను గుర్తించి సన్మానం నిర్వహించిన కొండబాబు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ మతంశెట్టి సాయిబాబా, విజయ మల్టీమీడియా అధినేత రాజేష్, కోలా సతీష్, గంగాధర్ , సంజు,వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి గ్రస్తులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాభూమి, రామచంద్రపురం.



స్పర్శ కార్యక్రమంలో భాగంగా మహాత్మగాంధీ వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం రామచంద్రపురంలో గల శ్రీప్రసన్న విగ్నేశ్వర ఫంక్షన్ హాల్ నందు జిల్లా పారామెడికల్ అధికారి మాధవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన కుష్టువ్యాధి గ్రస్తులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్న విగ్నేశ్వర గ్రూప్ సంస్థల అధినేత సత్తి వెంకటరెడ్డి 50 మంది కుష్టి వ్యాధి గ్రస్తులకు దుప్పట్లు,ప్లేట్లు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ విచ్చేసి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న వెంకట రెడ్డి ఎందరికో ఆదర్శనీయుడని అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది సేవా దృక్పథంతో కుష్టి వ్యాధి గ్రస్తులకు విరివిగా సేవలు అందించాలని ఆయన కోరారు.మరో ముఖ్య అతిథి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని అన్నారు. ఎక్స్ ఏపీ స్టేట్ ఇరిగేషన్ రిసోర్స్ పర్సన్ కొవ్వూరు త్రినాథ్ రెడ్డి మాట్లాడుతూ మల్టీ డ్రగ్ తెరపి వచ్చిన తర్వాత వ్యాధి తీవ్రత గణనీయంగా తగ్గిందని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రసన్న విగ్నేశ్వర గ్రూప్ అధినేత సత్తి వెంకట్ రెడ్డి ఎందరికో ఆదర్శనియులని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి, మేడపాటి శ్రీధర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి చిక్కాల సూర్యారావు,రిటైర్డ్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ బక్కి రవీంద్ర,విశ్రాంత డిప్యూటీ పారా మెడికల్ అధికారి గొల్లపల్లి కృష్ణ,రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ బి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఉత్తమ అవార్డు పొందిన లైన్మెన్ గణేష్

ప్రజాభూమి,వి.ఆర్.పురం




దేశంలోనే విద్యుత్ సేవలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికీ ఇచ్చే లైన్ మాన్ దివాస్ అవార్డు తో పాటు అధిక పనితీరు ( హై ఫర్ఫామింగ్) అవార్డు అయన చేసిన ఉత్తమ సేవలకు గాను దక్కించుకున్నారు. ఎపిఇపిడిసిఎల్ పరిధిలో ప్రతి ఏటాఢిల్లీలో మార్చి నాలుగో తేదీన లైన్మ్యాన్ దివాస్ పేరిట అత్యుత్తమ పనితీరు కనబరిచిన లైన్ మేన్ ఉద్యోగులను ప్రభుత్వం సత్కరిస్తోంది. ఈక్రమంలో భాగంగా విశాఖ సర్కిల్ నుండి చింతూరుకు చెందిన లైన్ ఇన్స్పెక్టర్ గణేష్ కు చింతూరు మండలంలో వరదల సమయంలో అయన చేసిన అత్యుత్తమ సేవలు మరియు 22 సంవత్సరాల తన సర్వీసులో చేసిన ఉత్తమ సేవకు గుర్తింపుగా ప్రభుత్వం ఉత్తమ సేవకులుగా గుర్తించి లైన్ మేన్ దివాస్ అవార్డు తో పాటు హై ఫర్ఫామింగ్ అవార్డు ఇచ్చి సత్కరించింది. గణేష్ విఆర్ పురం మండలం వడ్డీగూడెం పంచాయితీ ధర్మతాళ్ల గూడెం గ్రామానికి చెందిన ఇతను 2003 జేఎల్ఎం గా చర్ల లో పోస్టింగ్ పొంది, 2008 అసిస్టెంట్ లేన్ మాన్ గా చింతూరులో సేవలు అందించి 2010లో లైన్మాన్ గా కూనవరం ఉద్యోగున్నతి పొంది, 2018 లైన్ ఇన్స్పెక్టర్ నెల్లిపాక తర్వాత మళ్ళీ చింతూరులో ఉత్తమ సేవలు అందించారు. అయన చేసిన ఉత్తమ సేవలకుగాను దివాస్ అవార్డు కు ఎంపికైనారు. అవార్డు పొందిన గణేష్ ను ఉన్నత విద్యుత్ అధికారులు చింతూరు సబ్‌స్టేషన్ ఎ డి,ఎఇ,సబ్ ఇంజినీర్, ఇతర అధికారులు విద్యుత్ ఉద్యోగులు, చింతూరు, విఆర్ పురం మండల ప్రజలు అభినందించారు.

## రామచంద్రపురంలో 15 లక్షలు విలువైన మద్యం ధ్వంసం

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 15 లక్షల రూపాయల విలువ కలిగిన రామచంద్రపురం పట్టణం స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఎక్సైజ్ సూపర్నెంట్ , రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ ,రెవెన్యూ అధికారుల సమక్షంలో రోడ్డు రోలర్తో తొక్కించి మద్యాన్ని ధ్వంసం చేశారు . ఇందులో భాగంగా ఐడియల్ 351 లీటర్లు ఎన్డిపిఎల్ 511.85 ఐడియల్ 1809 లీటర్లు వెరసి 15 లక్షల రూపాయల విలువ కలిగిన మద్యాన్ని ధ్వంసం చేశారు . ఈ కార్యక్రమంలో మండపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ దొర రాజు , రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు , ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ ,పామర్రు ఎస్సై జానీ భాష ,మండపేట ఎస్సై సురేష్ బాబు ,పోలీస్,ఎక్సైజ్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాబేళ్ల సంరక్షణలోపటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి

**కలెక్టర్ మహేష్ కుమార్**

ప్రజాభూమి,అమలాపురం



తాబేళ్ల సంరక్షణ కొరకు పటిష్టమైన భద్రతా చర్య లు చేపట్టాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అటవీశాఖ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఉప్పలగుప్తం మండల పరిధిలోని వాసాల తిప్ప గ్రామ సముద్ర తీర ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాబేళ్ల సంరక్షణ కేంద్రాన్ని ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులు సంరక్షణ కేంద్రం లో సంరక్షణ విధివిధానాలు చేపట్టే కార్యక్రమాల గూర్చి అడిగి తెలుసు కున్నారు. తాబేళ్ల సంరక్షణ కొరకు అటవీశాఖ ఆధ్వర్యంలో మరింత భద్రతా చర్యలు చేప ట్టాలని వాటి సంతాన ఉత్పత్తికి పాటుపడాలని సూచించారు.ఇప్పటి వరకు 112 తాబేళ్ళు సంరక్షణ కేంద్రానికి చేరుకుని గుడ్లు పెట్టి వెళ్లినట్లు జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు జిల్లా కలెక్టర్ వారికి వివరిం చారు ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ రేంజ్ అధికారి ఈశ్వరరావు ఇతర సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు

## పట్టబద్రుల తీర్పు చారిత్రాత్మకం...!

**ఇది సమిష్టి విజయం.. ఇదే స్ఫూర్తి కొనసాగిద్దాం.**

**ఎన్డీఏ కూటమి పాలన పట్ల అన్ని వర్గాల్లో సంతృప్తి**

**పేరాబత్తుల గెలుపుతో రామచంద్రపురంలో మెగా విజయోత్సవ సంబరాలు**

**మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం.**

ప్రజాభూమి,రామచంద్రపురం



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో రామచంద్రపురంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రాజగోపాల్ సెంటర్లో ఆనందోత్సవాల మధ్య విజయోత్సవ సంబరాలు చేసి, కేకును కోసి,పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి అలుపెరగని కృషి చేసిన మంత్రి సుభాష్ కు, ఎంపీ,ఎమ్మెల్యేలకు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యావంతులైన పట్టభద్రులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం చూసి కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని ప్రశంసించారు. అటు ఉమ్మడి కృష్ణ -గుంటూరు లోనూ,ఇటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోనూ కూటమి అభ్యర్థుల భారీ విజయం చారిత్రాత్మకమన్నారు. ఈ విజయం పట్టభద్రులదేనని, రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని కొనియాడారు. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ కు భారీ మెజార్టీ అందించి విద్యావంతులంతా కూటమి ప్రభుత్వ పక్షాన ఉన్నారని మరోసారి రుజువు చేశారన్నారు. సమర్ధుడైన పేరాబత్తులను మండలికి ఎమ్మెల్సీగా ఎన్నిక చేసి కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసిన పట్టభద్రులకు, గెలుపుకు కృషి చేసిన కూటమి నాయకులకు సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబులు మాట్లాడుతూ ఇది సమిష్టి విజయమని ఇదే స్ఫూర్తిని రానున్న స్థానిక ఎన్నికల్లోను ఐక్యంగా కొనసాగిద్దామన్నారు. రామచంద్రపురం నియోజవర్గం నుంచి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషిచేసిన మంత్రి సుభాష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై దివ్యాంగులకు అవగాహన సదస్సు

ప్రజాభూమి,వి.ఆర్.పురం.

మండలంలోని రేఖపల్లి గ్రామంలో ఏ ఎస్ డి ఎస్, శబరి వికలాంగుల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వికలాంగులకు వర్తించే ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు ను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ చల్లారి సాయి చైతన్య మాట్లాడుతూ ప్రతి దివ్యాంగుడు యుడిఐడి కార్డు పొందాలని, ముందు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల పై దరఖాస్తు చేయుటకు సదరం సర్టిఫికేట్ తో పాటు యూనిక్ డిజబుల్డ్ ఐడి తప్పనిసరిగా ఉండాలని, అదేవిధంగా బ్యాటరీ సైకిల్ స్కూటీ కొరకు దరఖాస్తు పెట్టుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు కో ఆర్డినేటర్ నేరుపటి రవి మాట్లాడుతు ఈరోజు రానివారు మీకు వీలున్న సమయంలో మమ్మల్ని సంప్రదించి మీ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డి ఎస్ సిబ్బంది ఉండవల్లి హరిబాబు, గొర్రె ముత్యాలరావు, రాజారావు, పూజిత, సౌజన్య, ప్రసాద్, మీనా, పులి శివశంకర్ పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677